

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ-నర్సంపేట

ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. పట్టణంలోని సర్వాపురం 6వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ హాజరయ్యారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు చేరేలా అధికారులు సర్వే చేపట్టాలన్నారు. వార్డు, గ్రామసభల్లో లబ్ధిదారులను గుర్తించి పథకాల లబ్ధిదారులకు ఎంపిక చేయాలన్నారు. ప్రజలు సర్వేలో అధికారులకు తగిన సమాచారాన్ని అందించాలన్నారు. అర్హుల జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ప్రాధాన్య క్రమంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామమన్నారు. సభలో సంక్షేమ పథకాల వరకే కాకుండా వివిధ సమస్యలపై కూడా దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, తహసిల్దార్ రాజేష్, కౌన్సిలర్‌లు, రామ సహాయం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ-నల్లబెల్లి



గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలలో అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలో రేలకుంట, అర్షనపల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలలో కలెక్టర్ సత్యశారద పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని అర్హులు గ్రామ సభలో దరఖాస్తు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి సీఈఓ రాంరెడ్డి, మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ, మండల ప్రత్యేక అధికారి గోవిందరాజన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖాధికారులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గందరగోళం నడుమ గ్రామ సభ..!

- కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం..

నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రజా పాలన గ్రామసభ గందరగోళంగా కొనసాగింది. మంగళవారం చెన్నారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై ప్రజా పాలన గ్రామసభను మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్ ఫణికుమార్, ఉపాధి హామీ ఏపీవో అరుణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీవో అరుణ లబ్ధిదారులకు సంబంధించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాను చదివి వినిపిస్తుండగా కొంతమంది గ్రామస్తులు అధికారులను నిలదీశారు. దీంతో గ్రామసభలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య మాట మాట పెరిగి వాగ్వివాదం జరిగింది. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం చేశారు అంటూ కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మీరేం చేస్తున్నారంటూ బిఆర్ఎస్ నాయకులు ఇరువురు గొడవకు దిగారు. దీంతో ఒక్కసారిగా గ్రామసభలో గందరగోళ వాతావరణం నెలకొంది. అనంతరం కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు రెండు వర్గాలుగా ఏర్పడి ఒకరిపై ఒకరు చేయి చేసుకుంటూ దూషించుకున్నారు. వెంటనే ట్రైనీ ఎస్సై శివ పోలీస్ సిబ్బందితో గొడవ పడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను సముదాయించారు. అయినా రెండు వర్గాలుగా విడిపోయి గొడవ పడుతుండడంతో గొడవకు దిగిన వారిని చెదరగొట్టారు. ఈసందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్ ఫణి కుమార్‌లు మాట్లాడుతూ జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని గ్రామస్తులు సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఏఈఓ తిరుపతి, గిర్దావర్ రషీద్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటాలు

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్



నవతెలంగాణ -నర్సంపేట

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తీవ్రతరం చేస్తామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మంగళవారం నర్సంపేట నెహ్రూనగర్, శాంతినగర్‌లలో సీపీఐ శాఖ సమావేశం సందర్భంగా సీనియర్ నాయకులు అన్నారం వీరస్వామి ఎర్రజెండా ఎగురవేశారు. ఇల్లందుల సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో రమేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉందని, ప్రజా సమస్యలే పరిష్కారమని, దున్నేవానికే భూమి కావాలన్నారు. భూస్వామ్య పెట్టుబడి దారి విధానాలు పోవాలని కూడు, గుడ్డ, నీడ గూడు కోసం అనేక ఉద్యమాలు చేసి పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పార్టీ వందేళ్ల సందర్భంగా పల్లె పల్లెన ఎర్రజెండాలు ఎగరవేసి పార్టీ చరిత్రను రానున్న భావితరాలకు తెలియజేయాలన్నారు. ప్రజా పోరాటాలకు ప్రజలు సన్నద్ధం కావాలని కోరారు.

సివిల్ సప్లై హమాలీ కూలీ రేట్ల పెంపు జీవో పట్ల హర్షం

సివిల్ సప్లయ్ హమాలీ కూలీ రేట్ల పెంపు జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం సివిల్ సప్లయ్ గోదాం ఎదుట కార్మికులు స్వీట్లను పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ సివిల్ సప్లై గోదాం వద్ద హమాలి కూలి రేట్లు 2024లో జరిగిన ఒప్పందం ప్రకారం రేట్ల జీవోను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయగా కార్మికులు 2025 జనవరి 1 నుంచి 7 వరకు నిరవధిక సమ్మె చేశామన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.బాలరాజులు కలిసి కార్మికుల సమస్యలపై చర్చించి సమ్మెలో ఉన్న కార్మికుల జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు . వారు వారం రోజుల్లో జీవోను విడుదల చేస్తా సమ్మెను విరమించండని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించామన్నారు. ఈ మేరకు జీవోను సివిల్ సప్లై రాష్ట్ర కమిషనర్ జారీ చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లై యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేష్, నాయకులు ఇల్లందుల సాంబయ్య, సివిల్ సప్లై హమాలీ కార్మికులు సాంబయ్య, కొత్తగట్టు నర్సింగ్, కిషోర్, మిట్టపల్లి మహేందర్, మాట్ల రవి, టి.కుమారస్వామి, ముద్రబోయిన మహేందర్, కావట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈనెల 25నుండి 28వరకు సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ వరంగల్ జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. మంగళవారం ఖిలా వరంగల్ సీపీఐ(ఎం) పార్టీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రత్నమాల మాట్లాడుతూ సంగారెడ్డిలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చ జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సీపీఐ(ఎం) పార్టీ ప్రజల కోసం చేపట్టబోయే ఉద్యమాలు, పోరాటాలకు రూపకల్పన జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య, ఏరియా కమిటీ నాయకులు పిట్ట మహేందర్, పసునూటి వేణు, తగరపు వేణు, కొప్పుల సారయ్య, బొల్లం వీరమల్లు, అనిత, బాబు, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి



- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్‌తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారిగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. . అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీవో వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈనెల 25లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వేడు కలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవడానికి అవగాహన కల్పించాలి

- ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవడానికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం దుగ్గొండి మండలం చాపలబండ గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇండ్లు 4 పథకాలు అమలులో లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈక్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. నేటి నుంచి ఈనెల 26 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న సభలలో సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా



సాగు భూములకే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. భూమి లేకుండా ఉపాధి హామీ పని చేసుకునే నిరుపేదలు ఆర్థిక భరోసా పథకం కింద రూ.12 వేలు అందిస్తుందన్నారు. పదేండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు అందించబోతున్నామన్నారు. పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఏసీపీ కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలి



- గ్రామసభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగు సంక్షేమ పథకాలలో అధికారులు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీతో పాటు ఇల్లంద గ్రామంలో జరిగిన సభలలో మొదటి రోజు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై లబ్ధిదారుల సందేహాలను తీర్చడంతోపాటు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ 9వ వార్డు యాదవ కమ్యూనిటీ హాల్ లోనిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదలకు లబ్ధి జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అధికారులు అర్హుల ఎంపికలు పారదర్శకంగా చేపట్టాలని సభలో చెప్పారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగినా తన టోల్ ఫ్రీ నెంబర్ 8096107107కి కాల్ చేసి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలు ఇస్తామని ఆనాటి ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాట ప్రకారం మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఏఒక్కరు కూడా అవినీతికి పాల్పడకుండా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ ఆంగోతు ఆరుణ, కౌన్సిలర్‌లు మంచాల రామకృష్ణ, రవీందర్, సుధీర్, శ్రీలత, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణలు పాల్గొన్నారు. కాగా ఇల్లంద గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడారు. మొదటిరోజు నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, లబ్ధిదారులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ విజయసాగర్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు ఆఫీసర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రామారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కర్ర మాలతిరెడ్డి, ఎద్దు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, నాయకులు పోశాల వెంకన్నగౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, గుంటి కుమారస్వామి గడ్డం సమ్మయ్య, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన గ్రామసభల్లో అర్హుల గుర్తింపు విస్మరణ..!

- దరఖాస్తు చేయుట నిరంతర ప్రక్రియ అంటున్న అధికారులు.
- లబ్ధిదారుల ఎంపిక కూడా నిరంతరమా అంటున్న ప్రజలు.
- నాలుగు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక సాధ్యమా..?

నవతెలంగాణ-సంగెం.

మంగళవారం నుండి ప్రారంభమైన గ్రామ సభల్లో నాలుగు పథకాలకు సంబంధించిన అర్హులను గుర్తిస్తామని ప్రభుత్వం చెప్పి నిర్వహిస్తున్న సభల్లో అందుకు విరుద్ధంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం తప్ప ప్రభుత్వం ఆశించినట్లుగా లబ్ధిదారుల ఎంపిక జరగడం లేదు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని అధికారులు అంటుంటే, ప్రజలు కూడా లబ్ధిదారులను గుర్తించడం కూడా నిరంతర ప్రక్రియ అంటూ కాలయాపన చేయడమేనా? అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రజలు గత సంవత్సర కాలం నుండి ఇప్పటికే పలు దఫాలుగా సంక్షేమ పథకాల కోసం నాలుగు సార్లు దరఖాస్తులు చేసుకున్నామని మళ్లీ దరఖాస్తులు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. 26వ తేదీ నుండి నుంచి లబ్దిదారులకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తామని మంత్రులు ప్రస్తావించినప్పటికీ నాలుగు రోజుల్లో నిజమైన లబ్ధిదారుల అర్హుల గుర్తింపు అసాధ్యమని ప్రజలు చర్చించుకుంటున్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో అది అమలు జరగడం లేదని, అనర్హులకే ప్రభుత్వ పథకాలు అన్నట్లుగా ఉందని ప్రజలు వాపోతున్నారు.



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామ సభలను కాట్రపల్లి, మొండ్రాయి, గవిచర్ల, చింతలపల్లి, ఎల్గూర్ స్టేషన్ గ్రామపంచాయతీలలో మంగళవారం స్పెషల్ ఆఫీసర్ల అధ్యక్షతన నిర్వహించారు. నామమాత్రంగా గ్రామసభల్లో ప్రభుత్వ ముసాయిదా నివేదిక చదివి వినిపించడమే తప్ప ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చే కార్యక్రమం జరగలేదు. ఇది ప్రజలను మభ్య పెట్టే విధంగా ఉందని, నిరుపేదల ఎదురుచూపులకు విలువ లేకుండా పోయిందని గ్రామాల్లో చర్చ మొదలైంది. ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రవీందర్, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై లబ్ధిదారుల ఎదురుచూపు

దరఖాస్తు దారులతో గ్రామసభకు కళ..

నవతెలంగాణ-వర్ధన్నపేట



గత పది సంవత్సరాలుగా తమకు రేషన్‌కార్డు, సొంత ఇల్లు కల నెరవేరాలని ఎన్నో కుటుంబాలు ఎదురుచూస్తున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో నాలుగు సంక్షేమ పథకాలు ఈనెల 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడంతో ఎన్నడూ లేని విధంగా గ్రామసభలలో దరఖాస్తులతో ప్రజలు హాజరు కావడంతో గ్రామ సభలకు కళ సంతరించుకుంది. గ్రామసభలకు మహిళలు, పురుషులు పనులకు వెళ్లకుండా ప్రత్యేకంగా గ్రామ సభలకు హాజరుకావాలనే ఉద్దేశంతో లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే జరుగుతుందని నమ్మకంతో ప్రజలు అధిక సంఖ్యలో వార్డు సభలకు, గ్రామ సభలకు హాజరయ్యారు. తమకు లబ్ధి జరగాలని అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తులతో పెద్ద ఎత్తున గ్రామసభకు హాజరయ్యారు. ఏది ఏమైనా గ్రామ పంచాయతీల వద్ద ప్రభుత్వ పథకాలపై ప్రజలు మాత్రం కొత్త ఆశలు చిగురించాయి.



దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

- కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం నగర పరిధిలోని 22వ డివిజన్ ఇన్నర్ వీల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వ హించిన వార్డు సభలో కమిషనర్ పాల్గొని సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హు లైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహించడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన లబ్ధిదారులు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అన్నారు.దరఖాస్తు దారుల అనుమానాల నివృత్తికి ప్రత్యేకంగా వార్డు సభలు జరిగే ప్రాంతాల్లో, సర్కిల్ కార్యాలయం లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కమిటి సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల నుండి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తమైతే పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి షహజాదీ బేగం, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు విజయ్, సోహైల్, వార్డ్ ఆఫీసర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

- మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి



నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించాలని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. మండలంలోని చింత నెక్కొండ గ్రామంలోని విజ్ఞాన భారతి విద్యాలయంలో మంగళవారం పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించుటకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమాజంలో నేర ప్రవృత్తి పెరగడానికి నైతిక విలువలు లోపించడమే కారణమని ఆయన అన్నారు. విద్యార్థులను సమీపంలోని పాఠశాలల్లోనే చేర్పించడం వల్ల చదువులో వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనే ప్రతిభా పాటవాలు అధికంగా ఉంటాయని, అన్ని రంగాల్లో వారు ముందుంటున్నారన్నారు. అనంతరం పాఠశాల క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్ అపార్‌పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల సందేహాలు తీర్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ కాట్రోజు రాజు, ప్రముఖులు కోల నారాయణ, తాశంశెట్టి రాజు, ఇద్దం అశోక్ ఉపాధ్యాయునీఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జీవంజీ దీప్తి మరో అవార్డు

- రూ.2 లక్షల నగదు జ్ఞాపికకు ఎంపిక
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి



పారా ఒలంపిక్ అథ్లెటిక్‌లో 3వ స్థానం సాధించి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదగా అర్జున అవార్డు అందుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ జీవంజీ దీప్తి మరో అవార్డు అందుకున్నారు. తెలంగాణ గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ అవార్డు రూ.2 లక్షల నగదు జ్ఞాపికకు ఎంపికై ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజు మన రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్న దీప్తికి మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత



నవతెలంగాణ-నల్లబెల్లి

ఇంటి నుండి పారిపోయిన బాలుడిని కుటుంబ సభ్యులకు స్థానిక పోలీసులు అప్పగించారు. కుటుంబ సభ్యులు మందలించారని మనస్తాపం చెందిన గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అలువాల శ్రీను అనే బాలుడు సోమవారం రాత్రి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో డబ్బులు లేక పలువురిని అడుగగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న బాలుడిని మండల కేంద్రానికి చెందిన గంగిశెట్టి నాగభూషణ్ అనే వ్యక్తి బాలుడి వద్దకు వెళ్లి ఆధార్ కార్డు తీసుకొని చూసి వివరాలు స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ ద్వారా తెలుసుకొని కుటుంబసభ్యులకు వివరాలు తెలిపి బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చి బాలుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.. ఇంటి నుండి పారిపోయిన బాలుడిని చేరదీసి కుటుంబ సభ్యు లకు అప్పజెప్పిన గంగిశెట్టి నాగ భూషన్‌ను పోలీస్ సిబ్బంది అభినందించారు..

నేటి కలెక్టరేట్ ముట్టడికి తరలిరావాలి

సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య



నవతెలంగాణ-నయీంనగర్

మున్సిపల్ కార్మికుల దీర్ఘకాల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ రాంనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ అధ్యక్షత వహించగా ఉప్పలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రూ.26వేలు కనీస వేతనాలు ఇవ్వాలని, పర్మనెంట్ చేయాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కౌన్సిల్లో పెట్టి ఆమోదించి, వెంటనే అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. 48 గంటల పోరాటం సందర్భంగా నగర మేయర్, నగర కమిషనర్ సీఎంహెచ్ఓలతో జరిగిన చర్చలలో 4 నాలుగు డిమాండ్లను పరిష్కరించడానికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. 452 మంది కార్మికులకు పాత పిహెచ్ వర్కర్లతో సమానంగా ప్రస్తుతం ఇస్తున్న రూ.16,600లు, జీవో నెం.60 ప్రకారం అమలు చేస్తామని, ఎంతో కష్టపడి పనిచేస్తున్న నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ ఇలాంటి ప్రోగ్రామ్లలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు తెస్తున్న పారిశుధ్య జవాన్లకు, ఖమ్మం కరీంనగర్ లో ఇస్తున్నట్లుగా రూ.19 వేలు ఇస్తామని, వర్కర్ టు డ్రైవర్లుగా పనిచేస్తున్న ప్రభుత్వ స్వచ్ఛ ఆటో కార్మికులకు, ట్రాక్టర్ డ్రైవర్లకు, జేసీబీలు, టిప్పర్లు, కంపాక్టర్లు, స్లీపింగ్ మిషన్స్ నడిపే హెవీవాహనాలు నడిపే డ్రైవర్లను గుర్తించి డ్రైవర్ వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీని, మున్సిపల్ కార్మికుల్లో చనిపోయిన వారి స్థానంలో, 60 ఏళ్లునిండిన వారి స్థానంలో, అనారోగ్యానికి గురైన వారి స్థానంలో వారి కుటుంబంలోని సభ్యులకు మాత్రమే రీప్లేస్ చేస్తామని ఇచ్చిన ఈ నాలుగు హామీలను, నగర కౌన్సిల్ సమావేశంలో పెట్టి ఆమోదం తీసుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛ ఆటో, హార్టికల్చర్, మలేరియా కార్మికులకు, స్ట్రీట్ లైట్ ఆన్ అండ్ ఆఫ్ కార్మికులకు, ఫిల్టర్ బెడ్ కార్మికులకు వారి సమస్యలతో పాటు, మే డే సందర్భంగా పెరిగిన వెయ్యి రూపాయల కూడా వీరికి పెంచాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జరుగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నాకు పెద్ద ఎత్తున కదిలి రావాలని, జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాజీపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు రొంటాలకోటి, ఎర్ర నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మైదంకుమార్, హనుమకొండ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి విద్యాసాగర్, యాసబాబు, రేణికుంట్ల సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి ఎస్ఐగా ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి ఎస్ఐగా ఎ.ప్రవీణ్‌కుమార్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ గోదరి రాజకుమార్ సిసిఎస్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. సిసిఆర్బిలో పని చేస్తున్న ప్రవీణ్‌కుమార్ ఎలుకతుర్తి ఎస్ఐ గా బదిలీపై వచ్చారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛ మిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసు లో భాగంగా ప్రజలతో మమేకమై పని చేస్తా అన్నారు. అనంతరం మర్యాదపూర్వకంగా సిఐ పులిరమేష్, ఏసిపి పుప్పాలతిరుమల్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మూడేళ్లుగా ఇతర జిల్లాల్లో పనిచేసిన ఉపాధ్యాయ దంపతులను జీవో నెంబర్ 243 ద్వారా స్పౌజ్ బదిలీల్లో ఒకే జిల్లాకు బదిలీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఉపాధ్యాయులు పాలాభిషేకం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్పౌజ్ కన్వీనర్ కందగట్ల సురేశ్, యాంసాని వేణుగోపాల్, శ్రీహరి, శ్రీపాల్,రాసుధారెడ్డి, వేణు, రాజు, రాధిక, గౌసియా, కల్పనా, మంజుల, శశికళ, ఇంద్రాణి తదితర ఉపాధ్యాయులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెరలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం గోలిపల్లి సందీప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, టై బెల్ట్ పంపిణి చేసినట్లు హెచ్ఎం బొల్లం సాల్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణరెడ్డి, శ్రీనివాస్, సాంబమూర్తి, మర్రి రవికుమార్, సరోజన, పుష్పలతలు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఈనెల 25 న భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని అక్కంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు చిలువేరు బిక్షపతి, రాజు, ప్రసంగి,నరేష్, వినోద,దయమణి, రాధ ,మరియమ్మ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జావకప్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

కాజీపేట (జాగీర్) దర్గా జెడ్పీహెచ్ఎస్, పీఎస్, యూపీఎస్ ఉర్దుమీడియం పాఠశాలలో గుంటూరుకు చెందిన బోడపాటి సుబ్రహ్మణ్యం గుంటూరుకు కుటుంబ సభ్యుల సహకారంతో మూడు పాఠశాలల 201 మంది విద్యార్థులకు రాగిజావా తాగే స్టీల్ కప్స్ ను వారి తరపు ప్రతినిధి రామకృష్ణ మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఎస్ఎం ఎం.స్వామి, ఎండి.మక్బుల్ హుస్సేన్, రత్నాకుమారి, కె.శ్రీనివాస్, సుమలత, సతీష్‌పాల్, సునీత, రాజు, సరోజ, రాంగోపాల్, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకా రంతో స్థానిక స్వయంసహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపా రులకు, యువకులకు, విద్యార్థులకు ఆరిక అక్షరాస్యత పైన అవగాహన కార్య క్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అనంతగిరి మధు, దామెర తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దామెర బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ అఖిల, యుబిఐ లీడ్‌బ్యాంక్ ఎఫ్ఎల్‌సివరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కరచారి హాజరయ్యారు.అనంతరం ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఎస్ఐ మధు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్‌శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దామెర టిజిబి ఫీల్డ్ ఆఫీసర్ అఖిల, ఎఫ్ఎల్‌సీ కో-ఆర్డినేటర్ భాస్కరచారి, బ్యాంక్ మిత్ర కల్పన, శ్యామల, కవిత, హరిచందర్, లక్ష్మణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

స్పౌజ్ బదిలీలతో ఎంతో మేలు

నవతెలంగాణ-వేలేరు

స్పౌజ్ బదిలీలతో ఉపాధ్యాయ కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని ఇందుకు కృషి చేసిన గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి పిఆర్టియుటీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బి రాజేశ్వరచారి, ప్రధాన కార్యదర్శి రాజన్న బానోత్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలను మెప్పించి 834 మంది స్పౌజ్ ఉపాధ్యాయులకు బదిలీలు కావడానికి కృషి చేసి హర్షవర్ధన్‌రెడ్డికి యావత్ స్పౌజ్ ఉపాధ్యాయుల పక్షాన రుణపడి ఉంటామన్నారు.

ఇల్లు లేని నిరుపేదల దరఖాస్తులు స్వీకరించాలి

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మంద సంపత్



నవతెలంగాణ-నయీంనగర్

గ్రామ, వార్డుసభల్లో ఇల్లు లేని నిరుపేదల దరఖాస్తు మొదటగా స్వీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మంద సంపత్ అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు వచ్చిన తర్వాత 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఇప్పటికీ సంవత్సరాకాలం గడుస్తున్నాఇప్పటికీ ఒకటి రెండు గ్యారెంటీలు అమలు మాత్రమే చేసినది మొదటగా దరఖాస్తులు స్వీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇప్పటివరకు మంజూరు చేయలేదని, అధికారులకు ఆదేశాలుగాని సంక్షేమ పథకాల అమలు జరగడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తాము అని బహిరంగ సభలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా చూపెట్టడం వరకే సరిపోతుందన్నారు.

ఆరు గ్యారంటీలు అన్నింటిని అమలు జరిగేలా చూడాలని వార్డ్ సభలలో దరఖాస్తులు స్వీకరించి వెంటనే అమలు జరిగేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు : కలెక్టర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం మండలంలోని నాగారంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఈసభాకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మఇండ్ల పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కులను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి న తదుపరి వ్యవసాయ యోగ్యమైన భూములకు రై తుభరోసా అందుతుందన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డు ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మఆత్మీయ భరోసా ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాలుగు ప్రభుత్వ పథకాల కోసం ముసాయిదాలో పేర్లు లేనట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగు తుందన్నారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సిబ్బంది సహాయ పడాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లాహార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎల్‌పీవో గంగభవాని, ఇంచార్జ్ ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రహీంపాషా,ఏపీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే పోరాటమే



నవతెలంగాణ-నయీంనగర్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్ల కురుమల అకౌంట్లో రెండు లక్షల నగదు బదులు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, లేకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్పదని వక్తలు హెచ్చరించారు. జీఎంపీఎస్ హనుమకొండ జిల్లాకమిటీ అధ్వర్యంలో మంగళవారం 'ప్రభుత్వ విధానాలు-గొర్రెలు మేకలపెంపకందారులపై ప్రభావం' అనే.అంశంపై సెమినార్ హనుమాకొండ రాంనగర్ లోని ఓ ప్రైవేట్ హాల్లో సంఘం జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జర్నలిజం ప్రొఫెసర్ దాడబోయిన శ్రీకాంత్‌యాదవ్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని హామి ఇచ్చారని, ఇచ్చిన హామీ సంవత్సరమైనా అమలు చేయకపోవడం గొల్ల కురుమలను మోసం చేయడమేనన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రేస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చడం లేదన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ చిగుర్ల చేరాలు బండారి నారాయణ, నల్లబెట్ల చిన్నరాజు, మడక ఐలయ్య, గంద్రకోట కుమార్, బెల్లం ప్రేమ్‌కుమార్, రాజకుమార్, రవి, సమ్మయ్యలు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయి బ్యాగ్ కలకలం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట రైల్వే స్టేషన్లో నాలుగు కిలోల గంజాయి బ్యాక్ పోలీస్ జాగిలానికి చిక్కింది. మంగళవారం ఉదయం అందిన సమాచారంతో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీంపోలీసులు పోలీస్ జాగిలాలతో కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రయాణికులతోపాటు రైల్వేస్టేషన్ పరిసరాల్లో పోలీసులు విశితంగా తనిఖీలు చేశారు ప్లాట్‌ఫారం1లో రహస్యంగా దాచిన గంజాయి బ్యాగును పోలీసు జాగిలం గుర్తించగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

ఎస్సార్ వర్సిటీలో న్యూజిలాండ్ యూనిఫెస్ట్ -2025



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలం అనంతసాగర్ శివారులోని ఎస్సార్ లో మంగళ వారం న్యూజిలాండ్ యూనిఫెస్ట్- 2025 ను ఘనంగా నిర్వహించారు.ఈ వినూత్న కార్యక్రమం ద్వారా న్యూజిలాండ్‌లోని ఎనిమిది పబ్లిక్ యూనివర్సిటీల ప్రతినిధులు ఒకే వేదికపై సమావేశమైన తెలంగాణలో తొలి విద్యాసంస్థగా ఎస్సార్ యూనివర్సిటీ ప్రత్యేకత సాధించిందని అంతర్జాతీయ వ్యవహారాల, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్‌గార్గ్,కార్పొరేట్ అవుట్రీచ్ డైరెక్టర్ ప్రిథా చక్రవర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ విద్యా అవకాశాలలో నిపుణులైన ఈస్ట్రో ఎడ్యుకేషన్ సర్వీసెస్ సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఎస్సార్ యూ న్యూజిలాండ్‌లో ఒటాగో విశ్వవిద్యాలయం, మాస్సీ విశ్వ విద్యాలయంతో రెండు ముఖ్యమైన అవగాహన ఒప్పందాలు (ఎంఓయు) కుదుర్చుకున్న తెలంగాణలో తొలి విశ్వవిద్యాలయంగా నిలిచిందని తెలిపారు.

రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నయీంనగర్

రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం నయీంనగర్‌లోని జిల్లా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి బాబు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ప్రతి రజక వత్తిదారునికి వ్యక్తిగత లోన్లు రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు.అదేవిధంగా రజక ఫెడరేషన్ ద్వారా సొసైటీల పేరుతో రూ.30లక్షల రుణం ఇస్తానని కూడా ప్రభుత్వం హామీ ఇచ్చిందని , వెంటనే అమలు చేయాలని అన్నారు. రజక వత్తిదారులకు ఉచిత కరెంట్ కేటగిరి 2 నుండి 4 పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లపల్లి మానస, రాయరాకుల సబిత, పావని ,పద్మ శ్రీమాత, స్వప్న నగేష్, రమేష్ , ఎం నగేష్, శ్రీనివాస్, సంపత్, రాజు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు రూ.18 వేలు వేతనం నిర్ణయించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్
- 10 కిలోమీటర్ల పాదయాత్రను ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్రకార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ భీమారం నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు పది కిలోమీటర్ల పాదయాత్రను రాగుల రమేష్ జెండాఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర భీమారం కాకతీయ యూనివర్సిటీ, నయీంనగర్ పబ్లిక్ గార్డెన్ అంబేద్కర్ సెంటర్ నక్కల గుట్ట అదాలత్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు చేరుకుని గంటపాటు కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. లోపటికి వెళ్లడానికి ప్రయత్నం చేసిన ఆశాలను పోలీసులు అడ్డుకున్నారు. ధర్నాలో ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిందాబాద్ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వారికి ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇస్తామని అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఫిక్స్ వేతనం కోసం 2024 ఫిబ్రవరి 9న జులై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తే ఐఏఎస్ లతో కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి సంవత్సరమైనా కాలయాపన చేస్తూ సమస్యను పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనైనా 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని లేకపోతే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బొట్ల చక్రపాణి, మెట్టు రవి , ఆశాయూనియన్ సిఐటియు నాయకులు కే.పద్మ యాకూబీ, రజిత, సూర్యకళ, సంధ్య శోభ, పద్మ పుతిలీ, సిహెచ్.శ్రీవాణి, రమ, లీల, సుకన్య శ్రీలతలతో పాటు వందలాది మంది ఆశాలు పాల్గొన్నారు.

క్రికెట్‌లో తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ విద్యార్థులకు తృతీయ బహుమతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

లక్నోలో జరిగిన జాతీయ స్థాయి టీ10 క్రికెట్‌లో తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు తతీయ బహుమతిని గెలుచుకున్నట్లు చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు. టీ10 క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అయాన్‌నాయక్, శివసాయిరెడ్డి విద్యార్థులు తతీయ బహుమతిని గెలుచుకోగా డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీచైతన్య, కోఆర్డినేటర్ అఫ్జలున్నీసా, పీఈటీలు వికాస్, రమ్య మహేందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి విద్యార్థులు అభినందించారు.



దాతల సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం మండలం బైరాన్ పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల క్యాలెండర్ ను హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. ఈసందర్భంగా హెచ్ఎం వడ్లకొండ కుమారస్వామిని ఎమ్మెల్యే ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బైరాన్ పల్లి కాంగ్రెస్ నాయకులు జట్టి యుగంధర్,రేగడి నితిన్,తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం






నవతెలంగాణ-శాయంపేట

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు అన్నారు. మండలంలోని సూర్యనాయక్ తండా నేరుడుపల్లి అప్పయ్యపల్లి, తహరాపూర్ గ్రామాల్లో మంగళవారం గ్రామసభలను నిర్వహించగా తహరాపూర్ లో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిప గ్రామసభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 28 నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు. ఆహార భద్రత కార్డులు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూస్తానని తెలిపారు ఈ నెల 24వరకు నిర్వహించే గ్రామసభలలో గ్రామస్థులను ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేయాలని, కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి నిరుపుదలకు ఉపాధి హామీ పనికి వెళ్తుతున్న వారికి అత్మీయభరోసా పథకం కింద రూ.12వేలు అందజేస్తుందని తెలిపా రు. భూపాలపల్లి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయని, సరిపోకపోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మరో 3500 ఇండ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ ఫణిచంద్ర. ఏఓ గంగాజమున, ఏపీఓ అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సర్వేలో భాగస్వాములు కావాలి

ఐనవోలు : కాంగ్రెస్ కార్యకర్తలు సర్వేలో అధికారులతో కలిసి భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు 4 పథకాలు అమలులో భాగంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం ఐనవోలు మండల పరిధిలోని పున్నెలు గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, ఇల్లందుల ఎలీషా, కత్తి సుధీర్ గౌడ్,కత్తి దేవేందర్, సారయ్య, రాయపురం సాంబయ్య, పోలేపల్లి బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, బొమ్మెనేని రాకేష్‌రెడ్డి మండల గ్రామ, స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు

ఎన్జీవోస్ కాలనీ : అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాజీపేట 47, 61వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వార్డు సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఎవరైనా కొత్తగా దరఖాస్తులు చేసుకుంటే స్వీకరించి పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయరజాలి, జక్కుల రవీందర్, 47 డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, 61 డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, మొహమ్మద్ అంకుష్ సాగరిక,, గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాల రాష్ట్ర ప్రజలకు అందించే భాగంలో మంగళవారం ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు ,అక్కంపేట కామారం గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను గ్రామ పంచాయతీలలో ప్రచురించడం జరిగింది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను ఆయాసం అధికారులు గ్రామ సభల్లో చదివి వినిపించారు. పేర్లు రానివారు గ్రామసభల్లో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేందర్, మండల ప్రత్యేక అధికారి మహేందర్, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీ ఓ విమల , ఎంఈఓ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన గ్రామసభలు ప్రారంభం



దామెర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న ప్రతిష్టాత్మ కమైన నాలుగు పథకాలపై గ్రామ సభలు నిర్వహించి ప్రజల మధ్యలో పథకాల లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలంలో మొదటి రోజు ఊరు గొండ, లాదెళ్ల, ఓగులాపూర్, ముత్యాలపల్లి పసరుగొండ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అర్హత కలిగి పేరు నమోదు కాని వారికి హెల్ప్ డెస్క్ లను ఏర్పాటుచేసి దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల ప్రారంభమైన గ్రామ సభల కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా మంగళవారం ఊరుగొండ లో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ కెవి. రంగాచారి, ఏపీఓ శారద, పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, ఏఈఓ సోనీ, ఈసీ రాజేష్, టీఏ ప్రసిల్లా ఎఫ్ఎ శంకర్, ప్రజలు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ -2025 ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపెల్లి సోలిపేట తాటివనంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం నూతన 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్, సేఫ్టీ కిట్ ట్రేడర్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లుగౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, ఎక్సైజ్ ఎస్సై షేక్ రబ్బానీ, కల్లుగీత సొసైటీ అధ్యక్షులు రఘుపతిగౌడ్, గీతకార్మిక జిల్లా నాయకులు కోడెపాక సాంబయ్య గౌడ్, తిరుపతి గౌడ్, మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, మండ గోపి గౌడ్, వివిధ గ్రామాల సొసైటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ- తాడ్వాయి



భద్రతా నియమాలను పాటిస్తే, రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చని తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాటాపూర్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ జాజా సాంబయ్య, వెంకట్, కాటాపూర్ యూత్, గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలు పక్కాగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులకు సూచించారు. జిల్లాలో మొదటి రోజు ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మొదటిరోజు గ్రామసభలు నిర్వహణ, తదుపరి తేదీల్లో గ్రామసభలు నిర్వహణ తదితర అంశాలపై మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, మున్సిపల్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథాకల లబ్ధిదారుల ఎంపిక కోసం మొదటి రోజు 72 గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల అభినందించారు. మిగిలిన మూడు రోజులు ఇదే స్ఫూర్తితో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజల సమక్షంలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డీఆర్డీఓ నరేష్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గృహనిర్మాణశాఖ పిడి లోకిలాల్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

- ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ -ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జీవింతరావుపల్లి గ్రామపంచాయతీ పరిధి అంగన్‌వాడీకేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్‌తో కలిసి ఆయన పాల్గొని 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులను గుర్తించేందుకు పరిశీలన నిర్వహించామని గుర్తు చేశారు. సంబంధిత అధికారులు అర్హులను గుర్తించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై ఎలాంటి అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలని, పూర్తిస్థాయిలో పరిశీలించిన తరువాతే అర్హులను ప్రకటిస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని భరోసా కల్పించారు. మండల స్పెషల్ అధికారి కొమురయ్య, ఎంపీఓ రహీం పంచాయితి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణభారతి మండల సమైక్య అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

స్వర్ణభారతి మండల సమైక్య అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల సమైక్య ఆవరణలో స్వర్ణభారతి మండల సమైక్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మండల సమైక్య కార్యాలయం లేక ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే 5నెలల్లో సమైక్య భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం డాక్టర్ ఇమామ్. సీసీలు బాబా, శకుంతల, స్వర్ణభారతి మండల సమైక్య అధ్యక్షురాలు అడప విజయ. మామిడి సారలక్ష్మి కాసర్ల రమ, కళావతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

గౌడ్‌ల క్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



గౌడ్‌ల క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామ శివారులోని సోలిపేట తాటి వనం(కల్లు మండువా) వద్ద భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 82 మంది కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజేసి ఎమ్మెల్యే మాట్లాడారు. గౌడ్‌ల భద్రతకు సేఫ్టీ కిట్లను కాటమయ్య రక్షణ కవచం పేరుతో అందిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్,పెరుమాండ్ల తిరుపతి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-గణపురం

సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం గణపురం మండలం కర్కపల్లిలో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో వారు మాట్లాడారు. ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ తేది వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని అన్నారు. ఆ జాబితాను ఫైనల్ చేసేందుకు ప్రజల అభిప్రాయాల సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. ఏటా నియోజకవర్గానికి 3500 ఇళ్ళు ఇస్తున్నామని, రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతి పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జాబితాలో పేర్లు రాని అర్హులైనవారు గ్రామ సభల్లో కానీ ఎంపీడీవో కార్యాలయంలో కానీ దరఖాస్తులు ఇస్తే, విచారణ నిర్వహించి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఉగాది నుండి సన్న బియ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధరణి ద్వారా జరిగిన తప్పులను సరి చేసేందుకు భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని, తద్వారా అన్ని వ్యవసాయ భూములకు రైతు భరోసా చెల్లిస్తామని తెలిపారు. పథకాల అమలులో గ్రామసభల్లో అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ, 55 వేల ఉద్యోగాల నియమాకం చేశామని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని తెలిపారు. మండల ప్రత్యేకఅధికారి డాక్టర్ కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

రేగొండ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గోరుకొత్తపల్లి మండలం సుల్తాన్పూర్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, నాలుగు సంక్షేమ పథకాలలో భాగంగా గ్రామాలలో అధికారులు ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాల్లో సర్వే చేసి అర్హులైన వారిని ఎంపిక చేశారని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక లో ఎలాంటి అవినీతి తావు లేకుండా అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్‌రావు, నాయకులు పత్తి ప్రభాకర్, పట్టెం శంకర్, మేకల బిక్షపతి, కానుగుల తిరుపతి, కాశెట్టి రాజయ్య, ఓం ప్రకాష్, పత్తి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ : కలెక్టర్

రేగొండ : సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని ఆర్‌జీతండాలో ప్రజా పాలన గ్రామసభ ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు విచారణ నిర్వహించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి అందరికీ వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. భూమి లేని వారిని అందరిని గుర్తించాలని సూచించారు. 26 నుండి రైతులందరికీ రైతు భరోసా అందుతుందని అన్నారు. తాహసీల్దార్ శ్వేతరావు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు,



గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి : అడిషనల్ కలెక్టర్

ఏటూరునాగారం ఐటీడీఏ : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు అర్హులైన లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మహేందర్ జి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ప్రజాపాలన గ్రామ సభల్లో భాగంగా మంగళవారం ఏటూరునాగారం మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. గ్రామ సభలో ప్రజలు మాకు ఇళ్లు రాలేదని, భూమి లేకున్న భూమి ఉన్నట్లు వచ్చిందని, వంద రోజుల పనికి వెళ్లని వారి పేర్లను జాబితాలో చేర్చారని, రైతు భరోసా కింద భూమి సాగులో ఉన్న కూడా పేర్లు రాయలేదని ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేస్తూ అధికారులకు మొరపెట్టుకున్నారు. అనంతరం మహేందర్‌జీ మాట్లాడారు. జాబితాల్లో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామ సభలో దరఖాస్తు చేసుకుంటే విచారణ చేపట్టి మంజూరు చేస్తామన్నారు. గ్రామ సభల వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన వారికి ఒంటరి మహిళ, దివ్యాంగులు, వృద్ధాప్య ఇతర పింఛన్‌లు కూడా ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. చిన్నబోయినపెల్లిలో 158 దరఖాస్తులను మండల ప్రత్యేక అధికారి రమాపతి తీసుకున్నారు. చెల్పాక గ్రామ సభల్లో 203 దరఖాస్తులు రాగా తహసీల్దార్ జగదీష్ తీసుకున్నారు. అల్లవారి గణపురంలో 183 దరఖాస్తులు రాగా ఎంపీడీఓ రాజ్యలక్ష్మీ హాజరై దరఖాస్తులను స్వీకరించారు.





ఆశా వర్కర్లకు పిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆశాల పాదయాత్ర

- సంక్షేమ పథకాలు అమలు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ- ములుగు

ఆశావర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఈ ఫిబ్రవరి లో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జంగాల పల్లి నుండి పాదయాత్ర కలెక్టర్ కార్యాలయం వరకు 5 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఆఫీస్ ముందు ధర్నా చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయం అధికారి రాజ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇల్లు లేని ప్రతి ఆశాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఇతర అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇస్తామన్న ఫిక్స్ వేతనం హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు ఆశాలు సేవలందించారని గుర్తు చేశారు. డబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించిందని, అయినా కేంద్ర ప్రభుత్వం ఆశాలను గుర్తించడం లేదన్నారు. ఆశా వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. లెప్రసి సర్వే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. గుండెబోయిన రవిగౌడ్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అర్ నీలాదేవి, చుంచు మంజుల, దేవి, సరిత, శాంత కుమారి, సత్యవతి, నాగమణి, రమాదేవి, కవిత, పాప, శ్రావ్య, శోభ, మాధవి, రజిత, చంద్రకళ, పూర్ణ, సౌజన్య 350 మంది ఆశాలు పాల్గొన్నారు.

అన్నింటా ఆశాలే.. వేతనం మాత్రం అంతంత..

- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అన్నింట ఆశాలై వేతనం మాత్రం అంతంతా మాత్రమేనని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మీ అన్నా రు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జయశంకర్ భూపా లపల్లి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ తీసి కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారికి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. 18 సంవత్సరాలుగా అరకొర వేతనంతో పనిచేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు రూ.18 ఫిక్స్ వేతనం అందించి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు, గౌరవ అధ్యక్షుడు చెన్నూరి రమేష్, జిల్లా కోశాధికారి ఐరెడ్డి తిరుమల,జిల్లా ఉపాధ్యక్షురాలు రాధిక, రాజేశ్వరి. జయ ప్రద, శైలజ, దుర్గ, శారద, రాధ, నాగలక్ష్మి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు : జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వజీర్

నవతెలంగాణ గణపురం



ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ఎంఏ వజీర్ అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపీపీ జేసీ చైర్మన్ కన్వీనర్ అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు రెండవ రోజుకు చేరుకుంది. స్టేట్ ఫైనాన్షియల్ సెక్రటరీ సుంకర సదానందంతో కలిసి ఆయన హాజరై సంఘీ భావం తెలిపారు. గత ప్రభుత్వం అసంబ్లీలో లెక్కలు చూపించిందని, కానీ పర్మి నెంట్ చెయ్యలేదన్నారు.నేటి ప్రభుత్వం గతంలో పాదయాత్రల సందర్భంగా వారిని పర్మినెంట్ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు 1535 కెటిపిపి రీజినల్ అధ్యక్షులు శ్రీనివాస్, వేణు, సీఐటీయూ జెన్‌కో సెక్రటరీ చిలువేరు మల్లయ్య, రిజినల్ జెఏసి నాయకులు కోల శ్యాం, వొనపాకల సంపత్, కోశాధికారి మణి మద్దతు తెలిపారు. సూర శశాంక్ రమేష్ కిరణ్ రవి మధుసూదన్ రత్నాకర్ రతన్ నాయక్ నగేష్ తిరుపతి విష్ణు, రమేష్ రాజేష్ రాజేంద్రప్రసాద్ తిరుపతయ్య దేవేందర్ రాజ్కుమార్ మొగిలి వెంకన్న సీతారాం, తదితరులు దీక్షలో కూర్చున్నారు.

సంస్థలో ఒకే నియమ నిబంధనలు ఉండాలి

- సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు బంధు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యుత్ సంస్థలో ఒకే నియమ నిబంధనలు ఉండాలని సీఐటీయూ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బందు సాయిలు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి సర్కిల్ కార్యాలయం ముందు తెలంగాణ విద్యుత్ ఆర్టి జన్ జేఏసీ రెండవ రోజు రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. బందు సాయి లు పాల్గొని కార్మికులకు పూలమాలలు వేశారు. అనంతరం బంధు సాయిలు మాట్లాడుతూ...విద్యుత్ శాఖలో సుమారు 19665 మంది ఆర్టిజన్ కార్మికులు ఉన్నా రని, ఆర్టిసన్ కార్మికులను తక్షణమే కన్వర్షన్ చేయాలని అన్నారు. వేరువేరు సర్వీస్ నియమ నిబంధనలు ఉండడం వలన ఆర్టిజన్ కార్మికులకు పదవి విర మణ సమయంలో గ్రాడ్యూటీ లేకుండా పోతుందన్నారు. కార్మికుల విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. చైర్మన్ తిప్పారపు రాజు,కొ కన్వీనర్ కోసారి భాస్కర్, నవీన్, కృష్ణమూర్తి, సాంబమూర్తి,రాజేందర్, బాపూ రావు, బిక్షపతి, సమ్మయ్య, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు మేడారం జాతర నిధులు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో గత 2023-24 సంవత్సరం మేడారం జాతరలో వారం రోజులపాటు గజ ఈత గాళ్లుగా విధులు నిర్వహించిన 220 మంది మత్స్యకారులకు ఒకరికి రూ.5600 చొప్పున మొత్తం రూ.12లక్షల32వేల నిధులు విడుదల అయ్యాయి. ఈ నిధులను మంగళవారం జిల్లా ఫిషరీస్ చైర్మన్ సాదు రఘు, ఉపాధ్యక్షులు పులిగుజ్జు వెంకన్న చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కార్యాలయం ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, కృష్ణ, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.



25 నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

- జయప్రదం చేయాలి : జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ- ములుగు

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు జరుగనున్నాయని, జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించబోతున్నారని, అనేక తీర్మానాలు చేయబోతున్నట్టు చెప్పారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకొచ్చిన బీజేపీ పేద ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ పేదల నడ్డీ విరుస్తుందన్నారు. దీనికి తోడు ప్రజల మధ్య మతోన్మాద చిచ్చు పెడుతుందన్నారు. రాజ్యాంగం రద్దుకు కుట్ర చేస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా ఈ మహాసభలో చర్చించబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ హామల అమలులో వైఫల్యం చెందిందని అన్నారు. విద్యార్థి యువజన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల కేంద్రంగా రాష్ట్రం కాబోతుందని, పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం)కు ప్రజలు మేధావులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలకు సీపీఐ(ఎం) అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ శరత్, పోలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, విజయ రాఘవన్ హాజరవుతున్నారని, జయప్రదం చేయాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రత్నం రాజేందర్, మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, మండల కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, కొర్ర రాజు, కలువల రవీందర్, బీరెడ్డి సాకేత్, రాకేష్, చంటి పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ఆర్‌అండ్‌బీ అధికారుల బాధ్యతరాహిత్యం

రూ.44 కోట్లతో వాజేడు మండలం జగన్నాథపురం వై జంక్షన్ నుండి వెంకటాపురం మండలం ఎదిర వరకు చేపట్టిన రోడ్డు పనుల మరమ్మత్తుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ఆర్‌అండ్‌బి అధికారుల బాధ్యతరాహిత్యం గిరిజనులకు శాపంగా మారిందని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ ఎద్దేవా చేశారు. ఆలుపాక గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకటాపురం- భద్రాచలం రాష్ట్రీయ రహదారి మరమ్మత్తులు ప్రారంభించి మూడేళ్ల గడుస్తున్నా పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. కాంట్రాక్టర్ రోడ్డు వేయకపోవడంతో ఇసుక లారీలో వల్ల రోడ్డుపై దుమ్ము లేచి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలుమార్లు జిల్లా కలెక్టర్, ములుగు జిల్లా మంత్రి సీతక్క దృష్టికి సైతం తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. గుంతల రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. భద్రాచలం నుంచి వెంకటాపురం బస్సులను సైతం నడపడానికి టీజీఎస్ఆర్టీసీ అధికారులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గిరిజన గ్రామాల్లో చేపట్టిన రోడ్ల మరమ్మత్తులపై మంత్రి సీతక్క చొరవ చూపాలన్నారు. రోడ్డు పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి వేరే కాంట్రాక్టర్‌కు పనులు అప్పజెప్పాలని కోరారు. భద్రాచలం- వెంకటాపురం రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ అలసత్వానికి నిరసనగా ఈనెల 24న మండలంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల కార్యదర్శి గ్యానం వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కట్ల నరసింహ చారి, పరిశిక రాంబాబు, ఇరుప శీను, రౌతు నరసింహారావు, వీరవేణి , సోలం రంగయ్య తోట నాగేశ్వరరావు, గొంది రమణయ్య, మడకం శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో మత్తు పదార్థాలు గుర్తించేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు పస్రా పోలిస్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ తెలిపారు. మంగళవారం మండలవ్యాప్తంగా పలు గ్రామాలలో, జాతీయ రహదారి వెంట నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. యువత మత్తుకు బానిస కావద్దని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.



అమ్మకానికి ఓసి త్రీ మట్టి !

- పట్టించుకోని సింగరేణి అధికారులు

నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి త్రీ మట్టిని గుట్టు చప్పుడు కాకుండా కొందరు దళారులు అమ్ముకుంటున్నట్లు సమాచారం. దోషడు మట్టిని కూడా బయటకు పంపించని సింగరేణి అధికారులు లారీల కొద్దీ మట్టిని సింగరేణి అధికారులు గుట్టు చప్పుడు కాకుండా ఓ కాంట్రాక్టర్ పనిచేస్తున్న రోడ్డుకు పంపిస్తున్న సంఘటన ఓసి త్రీ లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గణపురం మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలోని సింగరేణి 8 ఇంక్లైన్, ఓసి త్రీ మట్టిని ఓ కాంట్రాక్టర్ రోడ్డుకు తరలిస్తున్నాడు. 3 రోజులుగా యథేచ్ఛగా టిప్పర్లతో మట్టి రవాణా చేస్తున్నప్పటికీ సింగరేణి అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. సింగరేణి కి భూములు ఇచ్చిన స్థానిక గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పట్టించుకోని సింగరేణి యాజమాన్యం... ఈ మట్టిని సుమారు రూ.60 లక్షల విలువ గల ఓ రోడ్డు కాంట్రాక్టర్‌కు తరలిస్తున్నారు. ఇపుడు వీళ్ల తీస్తున్న మట్టి క్రిందనే 8 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ బావి ఉండడం గమనార్హం. సింగరేణి యాజమాన్యం ఈ మట్టిని అమ్ముకుంటుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులు ఇతర అవసరాలకు మట్టి కావాలంటే ఇవ్వని సింగరేణి అధికారులు రోడ్డు కాంట్రాక్టర్‌కు మట్టిని ఎలా ఇస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక గ్రామాల్లో కూడా రోడ్లు సరిగా లేవని ఆ రోడ్లకి మట్టి పోసి మరమ్మతులు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని స్థానిక గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఓసీ-త్రి లో చోరీ..


నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లోని ఓసీ 3లో రూ.40 వేలు విలువ చేసే కాపర్ వైరు చోరీ జరిగినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓసీ 3 లో విధులు నిర్వహిస్తున్న ఒక కార్మికుడు కాపర్ వైరు చోరీ చేసినట్లు అనుమానించి మంగళవారం సెక్యూరిటీ సిబ్బంది అతడిని పట్టుకుని గణపురం పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది.

గ్రామపంచాయతీలో నమోదు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సుందరయ్యనగర్‌లో ప్రజలు నివసిస్తున్న ఇంటి స్థలాలు గ్రామపంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్ ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ సుందరయ్యనగర్ పోరా ట కమిటీ ఆధ్వర్యంలో పస్రా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించి కార్యదర్శి శ్వేతకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మల్లారెడ్డి మా ట్లాడుతూ నిరుపేదలు మూడు సంవత్సరాలుగా సుందరయ్యనగర్‌లో ఇల్లు ని ర్మించుకొని జీవిస్తున్నారని అన్నారు. వారికి వెంటనే ఇంటి నెంబర్ ఇచ్చి కాలనీకి మంచినీరు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పోదిల చిట్టిబాబు, గొంది రాజేష్, తీగల ఆదిరెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ముమ్మడి ఉపేంద్ర చారి, క్యాతం సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి జిట్టబోయిన రమేష్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, పల్లపు రాజు, గండు రాంబాబు, డి రామకృష్ణ, సంకినేని రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ఆదర్శంగా నిలవాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవలందిస్తూ ఆదర్శంగా నిలవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొన్నె గ్రామంలో కొడూరు పాండరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై నిరుపేదల ఉచితంగా వాటర్ క్యాన్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో శివకుమార్ రాజకీయాలకు అతీతంగా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని, భవిష్యత్ లో కూడా కొనసాగించాలని కోరారు. కొన్నె చెరువును చూస్తే బాధ అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వందల ఎకరాలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు చెరువులో నీళ్లు లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ఏడాదికి ప్రతీ నియోజకవర్గ ఎమ్మెల్యేకు రూ.5 కోట్లు పార్టీలకు అతీతంగా నిధులు ఇచ్చారని, కానీ నేడు తాను గెలిచిన తరువాత ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ బావండ్ల రాజు, వేముల విద్యాసాగర్,వేముల లక్ష్మణ్, మూసిని రాజు, సిద్ధి రాములు, చారి, కష్ణంరాజు, సిద్ధారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

మండలంలోని నారాయణపురంలో కళ్ళ రామయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం అక్కడికి చేరుకొని పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంపూర్ణ అక్షరాస్యత ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బడిబయట ఉన్న పిల్లల గుర్తింపు కార్యక్రమం మంగళవారం మండల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా బడీడు పిల్లలు అక్షరాలు నేర్చినపుడే సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్నారులు వివిధ కారణాలతో పాఠశాలకు దూరం అవుతున్నారని, బాలకార్మికులుగా యితర పనులు చేస్తూ చదువుకు దూరమవుతున్నారని అన్నారు. 6-19ఏండ్లలోపు పిల్లలు బడికి దూరంగా ఎందరు ఉన్నారని సర్వే నిర్వహించాలనే ఉన్నతాధికారుల ఆదేశానుసారం పిల్లల్ని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు సంపత్, జయమ్మ, ఎమ్మార్సి సిబ్బంది గిరి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇది నిరంతర ప్రక్రియ అని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. నాలుగు పథకాలు అమలు చేసేందుకు గ్రామానికి ఒక ప్రత్యేక అధికారి నియమించడం జరిగింది. ఎవరు అధైర్య పడకండి ఇది నిరంతర ప్రక్రియ ని అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి తాసిల్దార్ రవీందర్ పి ఎస్ ఎ చైర్మన్ శ్రీశైలం మార్కెట్ డైరెక్టర్ మోహన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పథకాల జాబితాలో అనర్హులకు పెద్దపీట

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హుల కంటే అనర్హులకే పెద్దపీట వేశారని యాసారపు కరుణాకర్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. అధికారులు మళ్లీ అప్లై చేసుకోవాలని అనడం మళ్లీ ఎంక్వయిరీ చేస్తారనడం భావ్యం కాదన్నారు. భూస్వాములకు, పెన్షన్ దారులకు, ధనవంతులకు ప్రాధాన్యత ఇచ్చి నిరుపేదలకు మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ గారు ఇప్పటికైనా నిరుపేదలకు, అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎల్లయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

ఎర్రజెండా కప్పి నివాళులర్పించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

భూ పోరాటం, భూస్వామ్య భావజాలనికి వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన మోత్కుపల్లి ఎల్లయ్య మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన మోత్కుపల్లి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వారి భౌతికాయం పై ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎల్లయ్య మృతి విచారకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచుప్పుల భూ పోరాటంలో వారు కీలకపాత్ర పోషించారని వారి పాత్ర మరువలేనిదన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించు టకు ప్రోత్సహించే వారని గుర్తు చేశారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బాణాల వెంకన్న, శాఖ కార్యదర్శి కాకర్ల ప్రవీణ్, సోమనరసయ్య, ఐలయ్య, సోమయ్య, మల్లయ్య, బిక్షపతి, దర్గయ్య, సోమక్క, యాకమ్మ,బుచ్చమ్మ, మాధవి, ఇద్దమ్మ, యాదమ్మ, రమేష్,బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు-ఆటో ఢీకిని ఐదుగురికి గాయాలు



నవతెలంగాణ-లింగాలఘణపురం

జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై మండలంలోని నెల్లుట్ల ఆర్టీసీ కాలనీ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లుట్ల నుండి జనగామ వైపు వెళ్లుతున్న కారు డ్రైవర్‌రోడ్డు పక్కన వాహనం నిలిపారు. అదే సమయంలో జనగామ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్లుతున్న వ్యక్తి కారును ఢీకొట్టారు. ఈ ఘటనలో కారులోని వ్యక్తులు, ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో గొడవకు దిగారు. ఆ సమయంలో తొర్రురు నుండి జనగామకు వెళ్లుతున్న ఆర్టీసీ బస్సు వారిని ఓవర్ టెక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ఆటో గమనించక ఢీకొట్టారు. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ బాయిని రాంబాబు కు తలకు తీవ్రగాయంగా ఆటోలో ప్రయాణిస్తున్న లింగాలఘనపురం, గుమ్మడవెల్లి గ్రామాల విద్యార్థులు గువ్వల అర్చనకు కాళ్లు విరివిగా, ఎడ్ల శశాంక్, బెజ్జం శివ ప్రసాద్ , కేమిడి లిఖితలు గాయపడ్డారు. స్థానికులు గాయపడిన వారిని 108 వాహనం ద్వారా జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వికాస్ ఐటీఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దాండుగుల మురళీకృష్ణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని వికాస్ ఐటిఐ కళాశాల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీ కష్ణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వికాస్ ఐటిఐ కళాశాలను సందర్శన చేస్తే కళాశాల ఒక్క విద్యార్థి లేరని యాజమాన్యాన్ని అడిగితే వేరే కళాశాలలో ఉన్నారన్నారన్నారు. విద్యార్థులు లేనిచోట అధ్యాపకులు ఎందుకని ప్రశ్నించారు. హాజరుపట్టిలో 120 మంది విద్యార్థులతో హాజరుపట్టిక ఏర్పాటు చేశారన్నారు. విద్యారులను మోసం చేస్తూ సర్టిఫికెట్లు అమ్ముతున్నారని జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అల్వాల నిఖిల్ కుమార్, అఖిల్, నందు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం..

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు మంగళపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలోని గోపాల్ నగర్ ఆర్‌వీఎం చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రపు బాలరాజు మధుప్రసాద్, వస్తాం పోచయ్య, గణపురం నాగేష్, చింతల కరుణాకరు వల్లాల సత్యనారా య ణ, వద్ది ఎల్లయ్య, వల్లాల శీను, నీల నవీన్, మచ్చ నరేందర్, పెండెం నాగేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో అనర్హులకే ప్రాధాన్యతనిస్తున్న అధికారులు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

రైతు ఆత్మీయ భరోసా, రైతు భరోసా , ఇందిరా ఇండ్లు, కొత్త రేషన్ కార్డ్ కోసం నిర్వహించిన గ్రామ సవరణలో అగ్రవర్ణ ధనవంతులకు, అమెరికాలో ఉన్న వారికి సంక్షేమ పథకాలలో పేరు చదవడం దారుణం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన గ్రామసభలలో పేద వర్గాలకు అందవలసిన సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యంత పేద వర్గాలకు చెందిన సంక్షేమ పథకాలను అగ్రవర్ణ ధనవంతులకు అందేలా అధికారులు కృషిచేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ నాలుగు సంక్షేమ పథకాలపై మరల సర్వే నిర్వహించి, అత్యంత నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, సోమనర్సయ్య, నక్క అంజయ్య, బొడ్డు అనిత, బొడ్డు సమ్మయ్య, ఎండి హలీం,బండ్ల రవి, పాల్గొన్నారు.

గ్రామసభలను విజయవంతం చేయాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టనున్న రైతు భరో సా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఈనెల 21నుంచి24 వరకు జరిగే గ్రామసభల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని, ప్రధానంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ నిబంధనలకు మేరకు, లబ్ధిదారుల ముసాయిదా జాబితా రూపొందించామని అన్నారు. వివిధ పథకాలు, ఆయా ముసాయిదా జాబితాల వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హతకలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుంచి కూడా అర్జీలు స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని నిరంతర ప్రక్రియగా తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.

గ్రామసభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడనివారు మండల కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జత చేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ప్రతీ దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జడ్పీ సీఈవో, డీపీఓ, జిల్లాస్థాయి అధికారులు, ఆర్డీఓ, తహసీల్దార్లు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లపై నిలదీసిన ప్రజలు

- గ్రామసభకు హాజరైన అదనపుకలెక్టర్ రోహిత్‌సింగ్



నవతెలంగాణ-జఫర్‌గడ్

మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో రైతు భరోసా, రైతుఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామసభ నిర్వహించడం జరిగింది. మొదటగా గ్రామసభలో జఫర్గడ్ గ్రామ ప్రత్యేక అధికారి రాధా కిషన్‌ఈ నాలుగు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిం చడం జరిగింది. ఎవరైనా పేరు రాకపోతే మరల అప్లై చేసుకోవచ్చని తెలియజే శారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారుల పేర్లను చదవడం జరిగింది. గ్రామ ప్రజలు కలగజేసుకొని, అర్హులైన మాకు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు రాలేదని అతను కలెక్టర్ అడగడం జరిగింది. అదనపు కలెక్టర్ కలగజేసుకొని ఇది నిరంతర ప్రక్రియ అర్హులైన వారు ఎవరికి రాలేదో వారు మరల అప్లై చేసుకోవాలని తెలియజేశారు. దీంతో గ్రామ ప్రజలు ఈ పథకాలపై రీ సర్వే నిర్వహించి నిరుపేదల అయిన మాకు పథకాలు అందేలా కృషి చేయాలని కోరుకున్నారు. చాలామందికి ఉన్నవారికి ఈ పథకాలలో పేర్లు వచ్చాయని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలగజేసుకొని మరల రీ సర్వే చేయించి నిరుపేద కుటుంబాలమైన మాకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. గ్రామ ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా, అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ లిస్టులో రానివారు మరల అప్లై చేసుకుంటే సర్వే చేయించి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి రాధా కిషన్, అగ్రికల్చర్ ఆఫీసర్ కరుణాకర్ రెడ్డి, మండల రెవెన్యూ ఆఫీసర్ అనిల్,మండల సర్వేర్ కరుణాకర్, పంచాయతి కార్యదర్శి రాజేశ్వర్, ఏఈఓ శిరీష, ఉపాధి హామీ , తాటికాయల రమేష్, బిల్ కలెక్టర్ వివేక్ సింగ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన ఎతి పతి లక్ష్మి అనారోగ్యానికి గురై మృతి చెందగా మంగళవారం దాసరి బిక్షాటన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.12 వేలఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బిక్షాటన సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర స్వామి ఉపాధ్యక్షులు రవీందర్ సలహాదారుడు రామస్వామి తో పాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

- శామీర్‌పేట్ గ్రామ సభలో కలెక్టర్ స్పష్టీకరణ



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఆయా పథకాల కు లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం, జనగామ మండలంలోని శామీర్పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజాపాలన గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12వేలు అందించడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఈ మేరకు ఇంకా మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారిని కూడా ఈ పథకంలో చేర్చడం జరుగుతుందని వివరించారు.

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమమే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అంశంగా రైతుభరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయాన్ని ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.12,000కు పెంచడం జరిగిందని, వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని అందించేందుకు నిర్ణయించిందని, వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఈ సహాయం వర్తించదని, అర్హులైన రైతులందరూ ఈ పంట పెట్టుబడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొత్త ఆహార భద్రత కార్డుల కింద ప్రభుత్వం దగ్గరున్న వివరాల ఆధారంగా రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి, అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని, మీ-సేవా ద్వారా రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందని, ఇంతేకాకుండా, ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలచుకుంటే, వాటిని కూడా స్వీకరించి, పరిశీలన చేయడం జరుగుతుందని, అదే విధంగా గ్రామ సభలకు హాజరు కాలేని వారు మండల కేంద్రంలో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చని, వీటిని కూడా పరిశీలించి, అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేయనివారు, చేసినా కూడా ఈ జాబితాలలో పేరు లేనివారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, లేనిచో మండల/ మున్సి పల్ కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోగలరని, అన్ని వివరాలు సేకరించిన తరువాత అర్హులైన అందరికి ఇళ్లు మంజూరు చేయడం జ రుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సంపత్ కుమార్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, పోలీసు అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

గందరగోళంగా గ్రామసభలు ...ఆందోళనలో లబ్ధిదారులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందించే ప్రక్రియలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామ సభలు మంగళవారం గందరగోళంగా జరిగాయి. మండలంలో మొదటి రోజున గ్రామాలల్లో గ్రామ సభలు జరగగా, దాదాపు అన్ని గ్రామాల్లో ప్రజల గొడవల మధ్య రసాభాసగా జరిగాయి. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఇష్టారాజ్యంగా ఎంపిక చేశారని, రాజకీయాలకతీతంగా జరగలే దని, పారదర్శకంగా గతంలో ఇచ్చిన వారికే అందిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండలాల్లో జరిగిన గ్రామసభల్లో ప్రజలు పలుచోట్ల నిరసన వ్యక్తం చేశారు. డీపీఓ, ఆర్డీఓ స్పందిస్తూ అర్హత ఉండి లబ్ధిదారులుగా ఎంపిక కానివారు, తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారుల జాబితాలో పేరురానిచో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్టేషన్ ఘనపూర్ డీపీఓ స్వరూప, ఆర్డీఓ డీఎస్. వెంకన్న అన్నారు. రేషన్ కార్డులు, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను సభావేదికగా చదివి వినిపించారు.

అనంతరం అధికారులు మాట్లాడుతూ ఎవరైనా అర్హత కల్గివుండి లబ్ధిదారుల జాబితాలో పేర్లురాని వారు ఆందోళన చెందవద్దని, మరోమారు దరఖాస్తు చేసుకున్న వారిని సమస్య పరిష్కారం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ పంచాయితీ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలకు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ,ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ప్రవేశాలకు, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలకు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్‌స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశపరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ మంగళవారం తెలిపారు. దరఖాస్తులను **https://tgcet.cgg.gov.in** వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు. అలాగే దరఖాస్తులకు చివరి తేదీ ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు కులం, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్‌కార్డునెంబర్, బర్త్ సర్టిఫికేట్,ఫొటోలు కావాలన్నారు. సర్టిఫికెట్స్ సత్వర జారీ కోసం జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం 9052308621 నంబర్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సహాయ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు



నవతెలంగాణ-కొడకండ్ల

అర్హులైన పేద లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల రైతు భరోసా రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వడం జరుగుతుందని తహసిల్దార్ చంద్రమోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని అఖ్యాతండగ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూజా తప్పకుండా ఒక దాని తర్వాత మరొకటి అమలు చేయడం జరుగుతుందని ప్రజలు ఎవరు అధైర్య పడద్దని ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దని ఆయన అన్నారు. రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియని రేషన్ కార్డ్ రాని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రమోహన్, మండల ఇన్చార్జి రవీందర్, ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి, ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

అశ్వరావుపల్లి కుడి కాలువ 16 ఎల్ పరిశీలన

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామం వద్ద మండల కేంద్ర చెరువుకు వేళ్ళు అశ్వారావుపల్లి కుడి కాలువ 16 ఎల్ వద్ద కాలువ మరమ్మత్తు పనులును మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరితిగత్తిన తూము మరమ్మత్తు పనులు , జంగల్ క్లియరెన్స్ చేయాలనీ కోరారు. వారు మాట్లాడుతూ పెద్దలు స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యంగా ప్రతి కాలువలో నీరు పారే విధంగా పనులు సాగుతన్నాయన్నారు. మరికొద్ది రోజుల్లోనే 16ఎల్‌కింద ఉన్న అన్నిట్యాంక్‌లకు నీరు అందుతాయన్నారు. వారితో పాటుగా మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, ఓబీసి జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి దామెరా నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ గవ్వల మల్లేష్, ఎడ్లరాజు, బోయిని జంపన్న, ఆంజనేయలు, రైతులు ఉన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నవాబుపేట గ్రామంలో పెద్దవంగర మండలానికి సంబందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్ శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్‌ను ముఖ్య అతిదిగా విచ్చేసి పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ ఈ ఫీలింగ్ స్టేషన్ ద్వారా స్థానిక గ్రామాల ప్రజలకు సౌకర్యవంతమైన విధంగా నాణ్యమైన ఇంధన సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇది స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. నవాబుపేట గ్రామం అభివృద్ధికి ఈ ఫిల్లింగ్ స్టేషన్ తోడ్పడుతుందని, ఇది ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో ఒక కీలకమైన అడుగుగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ప్రారంభోత్సవానికి హాజరై, ఫీలింగ్ స్టేషన్ ప్రారంభాన్ని హర్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, నవాబుపేట గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన ఎతిపతి లక్ష్మి అనారోగ్యానికి గురై మృతి చెందగా మంగళవారం దాసరి బిక్షాటన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బిక్షాటన సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యక్షులు రవీందర్, సలహాదారుడు రామస్వామి తోపాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతులకు ద్రోహం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య విమర్శించారు. మంగళవారం చిల్పూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ, ప్రోగ్రాం ఇంచార్జీ మాలోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన రైతులకు మద్దతు, కాంగ్రెస్ పార్టీ తీరుని వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ రైతులకు ద్రోహం చేసిందని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడమే కాకుండా, వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు వాగ్దానాలు చేసి, కేవలం ప్రచార హోదాలో పరిమితం చేస్తూ, కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. రైతు భరోసా పథకంలో రూ. 15వేలు అందించాలనే డిమాండ్‌ను తక్షణమే అమలు చేయాలన్నారు. రైతుల సమస్యలను పక్కదోవ పట్టించే కాంగ్రెస్ పార్టీ తీరుపై ప్రజలు స్పందించాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, నియోజక వర్గ నాయకులు ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, సురేష్ కుమార్, స్టేషన్‌ఘనపూర్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, మాలోత్ రమేష్‌నాయక్, మహేందర్ రెడ్డి, సోమిరెడ్డి, రాజన్ బాబు, రంగు హరీష్, రజనీ కాంత్, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

- కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా మంగళవారం జిల్లాలో ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు మహబూ బాబాద్ మండలం సంద్రాల్లగూడెం, బలరాం తండా గ్రామ పంచాయతీలలో జరిగే ప్రజాపాలన గ్రామసభలలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో విడుదల చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల బృందాలు ప్రజల నుండి సేకరిస్తూ నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమలో ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో పురుషోత్తం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాల డిమాండ్లను పరిష్కరించాలి

- కలెక్టరేట్ వద్ద పాదయాత్ర.. ముగింపు సభ
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్/ కురవి



ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు రూపాయలు ప్రకటించే వరకు పోరు తప్పదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆశాల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో ప్రారంభమైన పాదయాత్ర సుమారు 10 కిలో మీటర్ల మేర సాగి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముగిసింది. ముగింపు సందర్భంగా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన ముగింపు సభలో సీఐటీయూజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్రలు మాట్లాడుతూ తక్షణమే ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను పరిష్కరించాలని లేనిఎడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోతుగంటి మల్లయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, ఆశా యూనియన్ జిల్లా నాయకులు సుజిత, కాళేశ్వరి, నిర్మల, రమ, సుల్తానా, హేమలత, కరుణ, హసీనా, నళిని, జ్యోతి, విజయ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని గుండంరాజు పెల్లి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా అమలుకు గ్రామంలో గ్రామసభ నిర్వహించగా మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లానాయక్ గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడారు. అర్హులందరికీ తప్పకుండా సంక్షేమ పథకాలు దక్కనున్నాయని తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన అందరికీ మేలు

ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చెందుతుందని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని గుండంరాజు పెల్లి గ్రామంలో చేపట్టిన గ్రామసభ అనంతరం మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఆయన భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ మహబూబ్ అలీ, టీఏ వీరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నారాయణ, యువ నాయకులు ప్రమోద్‌రెడ్డి, మండల నాయకులు పట్ల కిరణ్, మాజీ ఎంపీటీసీ మమతా శ్రీను, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు పట్ల మధు, శ్రీను, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తాం

నవతెలంగాణ-తొర్రూరు



అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని మున్సి పల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, కమిషనర్ శాంతి కుమార్‌లు అన్నారు. 1వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డ్ సభలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డితో కలిసి వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం డివిజన్ కేంద్రంలోని 1, 5, 9, 13 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు.4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపట్టారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ల స్వామి, కౌన్సిలర్లు, భూసాని రాము, గూగులోతు శంకర్, చకిలేలా అలివేలు, సునీత జైసింగ్, వార్డు అధికారులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం


నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి గ్రామంలో పేదలకు ప్రజా పాలన గ్రామసభ కోసం దరఖాస్తుల స్వీకరణకు వచ్చిన అధికారులకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సామాజిక పెన్షన్లు పెంచి ఇవ్వాలని, రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, 60, 70 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న అటవీ భూములకు, గిరిజనేతరులకు బీసీలు, ఎస్సీలకు పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ వినతిపత్రం పైఅధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈకార్యక్రమంలో మాదా శ్రీనివాస్, తులసి ముగ్గ, రాజశేఖర్, ఎల్లయ్య, నరసయ్య, , జ్యోతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

- జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెద్దవంగర:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బొమ్మకల్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లోనూ తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్‌లు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామినాయక్, ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సురేందర్, ఏఈవో రవి, కాంగ్రెస్ మండల నాయకులు పాడిశెట్టి సైదులుగౌడ్, బీసు హరికృష్ణ, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు కేతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర:



కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన సంవత్సర-2025 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆసంఘం మండల అధ్యక్షుడు అనపురం రవిగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతా కార్మికుల సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. చెట్ల పెంపకానికి భూమి, కల్లు మార్కెట్, నీర ఉత్పత్తులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు సభ్యత్వం, గుర్తింపు కార్డులు, పెడింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు మందపూరి సతీష్, అనపురం మల్లయ్య, అనపురం చంద్రమౌళి, బొమ్మెర వెంకన్న, అంజయ్య, మధార్, రాము, వెంకన్న, శంకరయ్య, రాము, కొండయ్య, రాజాలు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు ప్రక్షాళన..!

- రైతు భరోసా పేరుతో ముందుకు
- సాగు యోగ్యత లేని భూములు 8250 ఎకరాలు
- సందిగ్ధ భూములపై విచారణ
- లెక్క తేలుస్తున్న అధికారులు
- గ్రామ సభలో విచారణ



నవతెలంగాణ-మహబూబాబాద్

గత గులాబీ ప్రభుత్వంలో సాగులో లేని భూములకు అనవసరంగా రైతుబంధు ఇచ్చారని రాళ్లకు గోళ్లకు లక్షలాది రూపాయలు కట్టబెట్టారని ఆరోపణతో ప్రభుత్వం రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికకు సమాయత్తమైంది. ఈక్రమంలో మహబూబాబాద్ జిల్లాలో రైతు భరోసాతో పాటు వివిధ సంక్షేమ పథకాలకు విచారణ కొనసాగుతుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం జిల్లాలో గత ప్రభుత్వం చెల్లించిన రైతుబంధు వివరాలు, ప్రస్తుతం సాగులో ఉన్న భూముల వివరాలు వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటుంది. రెవెన్యూ లెక్కల్లో ఉన్న సాగు భూములకు ధరణి పోర్టల్, భూమాత పోర్టల్, వ్యవసాయ శాఖ పోర్టల్ ఉన్న సాగుభూములకు పొంతన కుదరడం లేదు. ఈక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం సర్వేల ద్వారా భూముల వివరాలు సాగు భూములుగా ఉన్న విద్యాసంస్థలు, ఇటుకబట్టీలు, రాళ్లు, బోళ్ళు, ఎస్సారెస్పీ కెనాల్లు, రోడ్లు, వివిధ పథకాలు, ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పరిశ్రమలు గోదాములు, మైనింగ్ కోసం వినియోగిస్తున్న భూములు, కోళ్ల ఫారాలు కాలనీలుగా మారినా భూముల వివరాలను సేకరిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 8235 ఎకరాల సాగు యోగ్యత లేని భూములని తేల్చారు. గ్రామసభల అనంతరం ఈలెక్కలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం అందించిన లెక్కల ప్రకారం రెవెన్యూ అధికారుల ప్రకారం గత ప్రభుత్వం గత 2023-24 వానా కాలంలో జిల్లాలో నాలుగు లక్షల 71 వేల 66 ఎకరాలకు సంబంధించి 2,13,781 మంది రైతులకు రూ.235కోట్ల 53లక్షల71వేల557లు రైతుబంధు చెల్లించినట్లుగా ఉంది. అయితే వ్యవసాయ శాఖ పోర్టల్‌లో మాత్రం పంటలు సాగు చేస్తున్న భూమి జిల్లాలోని 18 మండలాల్లో మూడు లక్షల 69 వేల ,859 ఎకరాలు మాత్రమే ఉంది. ఈలెక్కన ఒక లక్ష ఒక వేయి 27 ఎకరాలు తేడా కనిపిస్తుందని, తేడా ఎందుకు వస్తుందనే విషయంపై అధికారులు లెక్కలు తీస్తున్నారు. జిల్లాలో ఇండ్లు కాలనీలుగా మారిన భూములు 2 వేల 115 ఎకరాలుగా చెబుతున్నారు. అలాగే రియల్ ఎస్టేట్ వెంచర్లు రోడ్లుగా, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్ కేటాయించిన భూములు ఒక వెయ్యి 502 ఎకరాలుగా ఉన్నాయి. అలాగే ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల కోసం కేటాయించిన భూములు 876 ఎకరాలుగా ఉన్నాయి. అలాగే రాళ్ల రప్పలు గుడ్డలతో సాగుకు అనుగుణంగా లేని భూములు ఒక వెయ్యి 301 ఎకరంగా ఉన్నాయి. అలాగే ఇతర అవసరాల కోసం కేటాయించిన భూములు 29 ఎకరాలుగా ఉన్నాయి. ఈరెవెన్యూ అధికారుల్లో ఉన్న సాగు భూములకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న సాగు భూములకు భారీ వ్యత్యాసం ఉండడంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారు. ఈలెక్కన ప్రభుత్వం రాబోయే కాలంలో రైతుబంధులో భారీగా ప్రక్షాళన చేసి భారీగా కోతలు విధించి నిజమైన అర్హులైన వారికి రైతు భరోసా ఇచ్చే పరిస్థితి కనిపిస్తుంది.

- **మండలాల వారిగా సాగు యోగ్యత లేని భూములు**

మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలు ఉండగా మండలాల వారిగా సాగు యోగ్యత లేని భూముల వివరాలు ప్రస్తుతానికి ఇలా ఉన్నాయి. అత్యధికంగా మహబూబాబాద్ మండలంలో 2001 ఎకరాలు ఉండగా కొత్తగూడెం మండలంలో అత్యల్పంగా కేవలం 26 ఎకరాలు మాత్రమే ఉన్నట్లుగా తేల్చారు. అలాగే బయ్యారం మండలంలో 87 ఎకరాలు, చిన్న గూడూరు మండలంలో 167 ఎకరాలు, దంతాలపల్లి మండలంలో 144 ఎకరాలు, డోర్నకల్ మండలంలో 872 ఎకరాలు, గంగారం మండలంలో 54 ఎకరాలు, గార్ల మండలంలో 132 ఎకరాలు, గూడూరు మండలంలో 74 ఎకరాలు, ఇనుగుర్తి మండలం లో 199 ఎకరాలు, కేసముద్రం మండలంలో 223 ఎకరాలు, కురవి మండలంలో 92 ఎకరాలు, మరిపెడ మండలంలో 947 ఎకరాలు, నరసింహుల పేట మండలంలో 154 ఎకరాలు, నెల్లికుదురు మండలంలో 475 ఎకరాలు, పెద్ద వంగర మండలంలో 544 ఎకరాలు, సిరోలు మండలంలో 558 ఎకరాలు, తొర్రూరు మండలంలో 647 ఎకరాలు ఉన్నట్లుగా తేల్చారు. ఈ గ్రామ సభలో లెక్కలు అనంతరం ఈవివరాలు పెరిగే అవకాశం ఉంది.

- **ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికే తొలగింపు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత వానాకాలంలో రైతుబంధును రైతులకు అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి భూములు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు రైతుబంధు వేయడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారులకు ప్రజాప్రతినిధులకు భారీగా ఇన్‌కమ్ టాక్స్ చెల్లించే వారికి రైతుబంధు వేయడం లేదని సమాచారం ఉంది.

రైతు కూలీలందరికీ ఆత్మీయ భరోసా

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ





అర్హులైన పేద రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించినట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మండలంలో బురహాన్‌పురం, డీఎస్ఆర్ జెండాలతండా, తానంచర్ల, గిరిపురం, నేతావత్‌తండా, అబ్బాయిపాలెం, ఎలమంచిలితండా, బాల్య తండా, దంటకుంటతండా, బావోజిగూడెం, వెంకంపాడు, గుండెపుడి, గ్రామాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల ప్రజలకు చేరే విధంగా గ్రామసభలు నిర్వహించి సభలో లబ్ధిదారుల జాబితాను వెల్లడించారు. డీఎస్ఆర్ జెండాల్ తండా, ఎలమంచిలి తండా, వెంకంపాడు, గ్రామాల గ్రామసభలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక నిరంతరమైన ప్రక్రియఅని అందులో నా పేరు రాలేదని ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరొకసారి మీ ముందుకొచ్చి పరిశీలించిన తరువాతే పథకాలు వర్తింప చేస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పదేళ్ల ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలతో పాలించారని విమర్శించారు. వివిధ గ్రామాలలో జరిగిన పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, తహసిల్దార్ డి.సైదులు, ఎంపీడీవో పి.విజయ, ఎంపీవో డి.సోమ్లానాయక్, వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్, సీడీపీవో ఎల్లమ్మ, ఎంఈఓ అనితాదేవి, ఏఈ లు సుగుణాకర్, ప్రదీప్, డిప్యూటీ తహసీల్దార్ లావణ్య, కాంగ్రెస్ నాయకులు డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, వి.దేవేందర్‌రెడ్డి, సూరబోయిన ఉప్పలయ్య, బుర్ర వెంకన్న, గోగుల మల్లేష్, కార్యదర్శులు బి.శ్రీలక్ష్మి, జి.కృష్ణ, మౌనిక, లావణ్య, సంతోష్‌రెడ్డి, సృజనారెడ్డి, రమేష్, కృష్ణస్వామి, సోమేశ్వరి, అనురాధ, తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం..

- గ్రామసభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల:



అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని కొత్త పోచారం గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలను అందించడానికి గ్రామ సభలోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇండ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తు దారుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. పేర్లు రాని వారు అయా గ్రామ సభలలో గ్రామ సభకు హాజరయ్యే అధికారులకు అందజేయాలని చెప్పారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా సంబంధిత అధికారులు కనీస వసతులను ఏర్పాటు చేయాలని చెప్పారు. మండ లంలోని మర్రిగూడెం, బాలాజీతండా, శేరిపురం, పెద్ద కిష్టాపురం, కోట్యానాయక్ తండాలో ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలలో తహశీల్దారు రవీందర్, ఎంపీడీవో మంగమ్మ, మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్, డిప్యూటి తహశీల్దారు జె.సుధాకర్, ఏవో కె.రామారావు, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, అధికారులు సర్వేయర్ నందిలాల్, ఎఈ వసుంధర, సృజన్ స్వరూప్, నరేందర్, పంచాయితీ అధికారులు రమేష్, కిషోర్, కిరణ్, నరసింహారావు, క్రాంతి, వెంకటేష్, ఎఈవోలు కిరణ్, మేఘన, రాజ్యలక్ష్మి, పూజిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు తదితరులు ఉన్నారు. కొత్త పోచారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తనిఖీ చేశారు. గ్రామ సభల నిమిత్తం గ్రామపంచాయతీకి వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యా ర్థులకు టైలు, బెల్ట్ లు పంపిణీ చేశారు. అనంతరం భోజనం వసతిని పరిశీలించి సిబ్బందికి, అంగన్‌వాడీ టీచర్‌లకు పలు సూచనలు చేశారు.

ప్రతీ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యం





- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్
- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్, కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, మండలాల సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్ చెక్కులను 211మంది లబ్ధిదారులకు రూ,21,124,476ల చెక్కులను పంపిణీ చేశారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్యనాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో 9వ వార్డ్ శనిగపురం గ్రామంలో వైకుంఠధామం ప్రారంభోత్సం సీడీఫ్ నిధులతో మంజూరైన సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి సెంట్రల్ డివైడర్ తో పాటు మన సెంటర్ లైటింగ్ కూడా అతి త్వరలో ప్రారంభ మవుతుందన్నారు. నేషనల్ హైవే శనిగాపురం నుంచి ప్రారంభం కావడం వలన గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, స్థానిక కౌన్సిలర్ హరి సింగ్, వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

లెనిన్ ఆశయసాధనకొరకు ముందుకు సాగాలి

- సీపీఐ(ఎం) సీఐటీయూ అధ్వర్యంలో వర్ధంతి

నవతెలంగాణ-గార్ల:



దోపిడీ, అసమానతలు, ఆర్థిక సంక్షోభం లేని కష్టజీవుల రాజ్యం రావాలని, ఆదిశగా సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో లెనిన్ ఆశయ సాధన కొరకు ముందుకు సాగా లని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. ప్రథమ సోషలిస్టు రాజ్య స్థాపకులు వీఐ లెనిన్ 100వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక మంగపతిరావు భవనంలో సీపీఐ(ఎం) సీఐటీయూల అధ్వర్యంలో లెనిన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం), సీఐటీయూ మండల నాయకులు అంబటి వీరాస్వామి, ఎస్.నాగరాజు, మల్లయ్య, ప్రవీణ్, రాంబాబు, కోటయ్య, సాయి తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం జంగిలిగొండ విద్యుత్ సమస్యపై సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రూరల్ ఇన్‌ఛార్జ్ ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పులి వెంకటేశ్వర్లు, ఓర్సు వెంకటేష్, మచ్చ వెంకన్నలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసిన సీఐ

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు సీఐగా బాధ్య తలు స్వీకరించిన టి.గణేష్ పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీరెడ్డిని మర్యాద పూర్వ కంగా కలుసు కున్నారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే సీఐకి శుభాకాంక్షలు తెలుపుతూ, శాంతి భద్రత అంశాలపై చర్చించారు. ప్రజల భద్రతకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, ఆపదలో, అవసరార్థం పోలీస్ స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందనే భావన ప్రజల్లో కలిగేలా పోలీసులు వ్యవహరించాలని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సూచించారు.

మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం:

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి నగరంలో జరిగే సీపీ(ఐ)ఎం తెలంగాణ రాష్ట్ర నాలు గవ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని సీపీ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు అన్నారు. మంగళవారం స్థానిక వేజెళ్ళ సైదులు రావు భవనంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో బీజేపీ మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకంగా సీపీ(ఎం)ఐ పార్టీ రాష్ట్ర మహా సభలో చర్చించి తీర్మానం చేయనుందని తెలిపారు. ఈమహాసభలను జయప్రదం చేయడానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అంగిరేకుల నాగేశ్వరావు, వెన్ను మోహన్, పెంటయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-కురవి/ డోర్నకల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పార్టీలకతీతంగా అర్హులైన పేద లందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, గొల్లచర్ల గ్రామ సభలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్‌కు సీపీఐ(ఎం) పార్టీ గొల్లచర్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గంధసిరి శ్రీనివాస్, పార్టీ గొల్లచర్ల గ్రామ కార్యదర్శి నరిగ ఓదేశ, నాయకులు కొడవండ్ల సైదులు, పెంటికా వెంకట్‌రాములు, మేకపోతుల అంజయ్య, దార్ల శ్యామల, మల్లికంటి మల్లయ్య, దేశబోయిన వీరన్న, బొల్లగాని వీరలక్ష్మి, మోటపోతుల ఓదేశ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్-భూపాలపల్లి
బుధవారం జనవరి 22, 2025



మహాదేవపూర్ విద్యార్థికి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం

నవతెలంగాణ-మహదేవపూర్

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పదకొండు మండలాలలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయి ఆంగ్ల భాషలో వ్యాస రచన, డిబేట్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉపన్యాస విభాగంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల మహాదేవపూర్ ఆకుతోట అశ్విత 9వ తరగతి విద్యార్థిని జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అనిత, కవిత గైడ్ టీచర్స్‌గా వ్యవహరించారు. విద్యార్థినిని గైడ్ టీచర్స్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-82) నూతన సంవత్సర క్యాలండర్ వరంగల్ నక్కలగుట్ట విద్యుత్ భవన్ లోని టి జి.యన్.పిడి.సియల్ సిఎండి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్. రవి ,కంపెనీ ప్రధాన కార్యదర్శి, అల్లవుల రాము, ఎన్‌పిడియల్ కంపని కార్యనిర్వాహన అధ్యక్షులు, నాగుల తిరుపతిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎన్ రాజేంద్రప్రసాద్ హుజురబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ సౌమ్య, నాయకులు రామకృష్ణ, నవీన్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు సీఎండీ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు.



ఈవో సిబ్బందిని సస్పెండ్ చేయాలి

ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్

నవతెలంగాణ -మహదేవపూర్

కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానం గర్భగుడిలో ఒక ప్రైవేట్ సాంగ్స్ చిత్రీకరించడం జరిగిందని, దీనిపై ఆలయ ఈఓ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ కోరారు. భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంగు చిత్రీకరించిన వాళ్లపై హిందూ చట్టం ప్రకారం చర్యలు తీసుకొని సాంగును నిషేధించాలని డిమాండ్ చేశారు. భక్తులను బయటకు పంపించి చిత్రీకరించడం జరిగింది. గుడి ప్రాంగణంలో భక్తుల మొబైల్ ఫోన్స్ ఇతర వస్తువులను గుడిలోపు పోనీయకుండా బోర్డు పెట్టడం, అయినప్పటికీ గుడి తలుపులు మూసి చిత్రీకరించడం జరిగిందన్నారు. ఆలయ ఈవో సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోఎకుంటే కలిసి వచ్చే అన్ని ప్రజాసంఘాలు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని పీక కిరణ్ హెచ్చరించారు.



అంబేద్కర్ చిత్రపటాలు ఉంచాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈ నెల 26న జరుపుకొనే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాలలతో పాటు ఇతర సంస్థల్లో జరుపుకునే వేడుకల్లో తప్పనిసరిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి వేడుకలు జరుపుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య, మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్ కోరారు.మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 26 తేదీన జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రంధాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని, ఇందుకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం మహదేవపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు అడప రాజయ్య, ఠాకూర్ విక్రమ్‌సింగ్ కోరారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మహాదేవపూర్ గ్రంథాలయ భవన నిర్మాణంతో పాటు విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంతకుముందు మంత్రి డి శ్రీధర్ బాబు ఐదు లక్షలు మహాదేవపూర్ మాజీ ఎంపీపీ రూ.5లక్షలు మంజూరు చేశారని, మరో రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. వారి వెంట మెరుగు వెంకటేష్ అంకన్న, ఎల్లయ్య, ఇతర విశ్రాంతి ఉద్యోగస్తులు ఉన్నారు

ప్రత్యేక మెటీరియల్ అందిస్తున్నాం

ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలిశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ప్రత్యేక మెటీరియల్ తయారుచేసి అందిస్తున్నామని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలిశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లిష్ ఒలింపియాడ్,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ఈ నెల 31న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ ఓ చంద్రశేఖర్, కాంప్లెక్ హెడ్ మిస్ట్రెస్ లక్ష్మీప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసి అభినందించారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.గిరిధర్, కోశాధికారి గోసుకుల వీరన్న, రాష్ట్ర కార్యదర్శి నవనీత్, వివిధ పాఠశాలల నుండి ఆంగ్ల ఉపాధ్యాయులు రమేష్, తిరుపతి, నాగ భవాని, రాజు, నీలిమ, అమలా రెడ్డి, బాలరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన గ్రామసభలు

గ్రామసభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక
కొత్త దరఖాస్తులూ స్వీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అర్హుల జాబితాలపై మంగవారం మండలంలోని దుబ్బపేట, చిన్నతూండ్ల, అడ్వాలపల్లి గ్రామాల్లో సభలను ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రవికుమార్ తోపాటు పలువురు అధికారులు ప్రారభించారు. నాలుగు పథకాలపై ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి అర్హుల జాబితాను తయారు చేశారు.అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రదర్శింనట్లుగా తెలిపారు. ఈ నెల 26న జరగనున్న గణతంత్ర వేడుకల సందర్భంగా ఈ పథకాలను కలెక్టర్, ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించనున్నారు. మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామ, సభలు నిర్వహించనున్నారు. ఈ పథకాల అర్హుల జాబితాలను గ్రామసభల్లో ఒక్కోటిగా చదివి వినిపిస్తున్నారు. అందులో ఎలాంటి అభ్యంతరాలు వచ్చినా పరిగణనలోకి తీసుకుంటారు.నాలుగు పథకాలకు సంబంధించి సిద్ధం చేసిన అర్హుల జాబితాలో పేర్లు లేని.. అర్హత కలిగిన వారు ఎవరైనా ఉంటే తిరిగి మళ్లీ దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అంతేగాకుండా ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల్లో తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వాటన్నింటిని లిఖిత పూర్వకంగా రికార్డుల్లో పొందుపరుస్తారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే సంబంధిత పథకం అర్హుల జాబితాను గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదిం చినట్లు ప్రకటిస్తారు.

పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్‌గౌడ్

టేకుమట్ల : టేకుమట్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల క్రాంతి. దాసరి కుమారస్వామి, కొలుగూరి అనిల్, వంగ శిరీష, మచ్చ సుమతితో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌గౌడ్ పాల్గొన్నారు. లబ్ధిదారుల



తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు,ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయనున్నారని తెలిపారు.సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని సతీష్‌గౌడ్ అన్నారు.

గ్రామసభలు విజయవంతం

టేకుమట్ల : టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామపంచాయతీలో గ్రామ స్పెషల్ అధికారి మేరుగు కళ్యాణి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించడం జరిగింది. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలకు సంబంధించి లిస్టులను గ్రామ సభలో ప్రజలందరికీ చదివి వినిపించారు. అభ్యంతరాలను స్వీకరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఇనగాల సురేష్, అగ్రికల్చర్ విస్తరణ అధికారి, టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.





మహాదేవపూర్ : ఈనెల జనవరి 26 నుండి అమలు చేయదలుచుకున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా , కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు మంజూరి పథకాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించడానికి మంగళవారం మహాదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి, బ్రాహ్మణపల్లి, ఎలికేశ్వరం , ఎనకపల్లి, మద్దులపల్లి గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రంలో కూడా దరఖాస్తులు స్వీకరిస్తామని మండల స్పెషల్ అధికారి వీరభద్రయ్య ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో జరిగిన గ్రామసభలలో జిల్లా స్థాయి అధికారి వీరభద్రయ్య, డీఎల్పీఓ, సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతిరెడ్డి మండల స్థాయి అధికారులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, ఏపీవో రమేష్ , మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు. ఐదు గ్రామపంచాయతీలలో ప్రశాంతంగా గ్రామసభలు నిర్వహించడం జరిగిందని మండల స్పెషల్ అధికారి ఎంపీడీవో తెలిపారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించారు. డీఈవో గా కుమారి భవ్యశ్రీ , హెచ్ఎంగా అభినేశ్వర్‌మణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీఇఒ, హెచ్ఎం, ఉపాధ్యాయుల అనుభవాలను తోటి విద్యార్థులతో పంచు కున్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని తెలిసిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు జరుపుల రవీందర్ వెంకటేశ్వర్లు, పల్నాటి సతీష్, గంగిశెట్టి వెంకటేశ్వర్ల కవిత, మనోహర దేవి మేరీ భాయి, సునీల, చంద్రమౌళి, తదితరులు అభినందించారు.



మోడల్ పాఠశాలను ప్యానల్ టీం తనిఖీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల కళాశాలను మంగళవారం రాష్ట్ర ప్యానల్ టీం తనిఖీ చేసింది. టీం సభ్యులు జి కుమార్. ఎస్ దేవకి, టి రాకేష్, ఎం కుమార్ బృందం టీచర్ల బోధనను, స్కూల్ రికార్డ్స్, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి పలు సలహాలు సూచనలను అందించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు

హనుమాన్ ఆరాధనతోనే...

నవతెలంగాణ-గణపురం

హనుమాన్ ఆరాధన ద్వారానే అందరికీ సకల సౌభాగ్యాలు కలుగు తాయని హనుమాన్ ఉపాసకులు గాదెపాక రాములు స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనే యస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా దుగ్గొండి మండ లంలోని ముద్దు నూర్ గ్రామానికి చెందిన రాములు కాలి నడకన ఆలయాన్ని సందర్శించారు. దేవాలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాములు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం కాలినడకన అన్ని దేవాలయాలను సందర్శించడం జరుగుతుందన్నారు . ప్రపంచ శాంతి కోసం తాము తెలంగాణ జిల్లాలోని దేవాలయాల్లో 24 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం జరుపుతున్నట్లు తెలిపారు. కాలినడకన మరోసారి ఖమ్మం బయలుదేరి వెళ్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు

ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చేల్పూర్ గ్రామంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా మంగళవారం ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో కారు నడుపుతున్న గండికోట అఖిల్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. మేడారం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు 100 పడక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి బంధువులను చూసేందుకు వచ్చారు. ఆసుపత్రిలో దింపిన అఖిల్. చేల్పూర్. గ్రామానికి వచ్చాడు. ఆయన పని చూసుకుని భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి పోతున్న క్రమంలో ఆగి ఉన్న లారీకి ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. అందులో ఇరుక్కున్న అఖిల్ ను చుట్టుపక్కల వారు వచ్చి బయ టకు తీశారు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని 108 వాహనంలో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు.

మల్టీలెవెల్ మార్కెటింగ్

మోసాలను గుర్తించాలి

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దనీ, మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయన్నారు. వివిధ వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని సూచించారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని సైబర్ నేరగాళ్లు ఆశ చూపుతారని, ఆలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందని తెలిపారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో, సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసు కట్టు వ్యా పారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగిస్తున్నారని అన్నారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని, ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలనీ, లేదంటే అమాయక ప్రజల డబ్బులు కొల్లగొడతారనీ, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయమని అన్నారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దన్నారు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, గాని జిల్లా సైబర్ సెల్ వాట్సప్ నెంబర్ o918712658154 కు గాని, పోలీసు స్టేషన్‌లో గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు మంగళవారం పిలిపించి పలిమెల నూతన ఎస్సై జె రమేష్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ వద్దని అన్నారు. శాంతి భద్రతలకి విఘాతం కలిగించొద్దని, సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరించారు.

అక్షయకు జిల్లాలో మొదటి స్థానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి టి అక్షయకు ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలో జిల్లా స్థాయి లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. జిల్లాలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు హాజరుకాగా మోడల్ పాఠశాల నుండి అక్షయ ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి అర్హత పొందిందని తెలిపారు. అక్షయను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పేద విద్యార్థులకు వరం గురుకుల పాఠశాలలు

ఎంజెపి పాఠశాల జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు.

నవతెలంగాణ-రేగొండ



పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఒక వరమని మహాత్మ జ్యోతిబా పూలే రేగొండ పాఠశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ అలబోజు వెంకటేశ్వర్లు మంగ ళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నడుపుతున్న గురుకులాలలో ప్రవేశాలకై విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లాలలో బాలికలకు లింగాల క్రాస్ రోడ్డు, మైలారం వద్ద రెండు పాఠశాలలు, బాలురకు రేగొండ , మొగుళ్ళపల్లి లో రెండు పాఠశాలలు ఉన్నాయని అన్నారు. వీటిలో ఐదవ తరగతికి ప్రతి పాఠశాలకి 80 సీట్ల చొప్పున సీట్లు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి ఫిబ్రవరి 1 లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 23వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఐదవ తరగతిలో ప్రవేశానికై విద్యార్థులు ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతూ ఎస్సీ ఎస్టీ కులాల విద్యార్థులైతే సెప్టెంబరు ఒకటి 2012 నుండి ఆగస్టు 31 2016 లోపు, ఇతర కులాల విద్యార్థులు అయితే సెప్టెంబర్ 1 2014 నుండి ఆగస్టు 31 2016 లోపు పుట్టి ఉండాలని అన్నారు. కుల నివాస ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మీ దగ్గరలోని మీసేవ సెంటర్ కి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనిని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



అంటువ్యాధులపై కళాబృందం అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కళ్యాణి అధ్యక్షతన అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పలిమెల మండలం సర్వాయిపేట గ్రామపంచాయతీ, గ్రామపంచాయతీలో సాంస్కృతిక కళాబృందం సభ్యురాలు శిరీష ఆధ్వర్యంలో మంగళవారం కళ జాత కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరసరాల పరిశుభ్రత కీటక జనిత అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా డెంగ్యూ ఫైలేరియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు. 102 వాహన సేవలు 108 వాహన సేవలను వినియోగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మస్తుక్ అలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సంగెం సుశీల గుండె జబ్బుతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు తెలిపారు. వెంటనే స్పందించి రూ 3 లక్షల ఎల్ఓసిని మంజూరు చేపించారు. కాగా మంజూరైన ఎల్ఓసిని మంగళవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చులకు రూ.3 లక్షల ఎల్ఓసిని మంజూరు చేపించి తమకు అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకు సంగెం సుశీల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత కుటంబాలకు సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బీఎస్పీ ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి రత్నం, బిల్లకంటి రమణమ్మలు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి మంగళవారం పరామర్శించారు. అంతకు ముందు అదే గ్రామానికి బీఆర్ఎస్ నాయకుడు గట్టు రవి తల్లి నర్సమ్మ కాలుకి ఆపరేషన్ అయి బాధపడుతుంటే ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలిపాక రాజయ్య, వేరేళ్ళ శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య, లింగంపల్లి ప్రభాకర్రావు, తోట సాగర్, కోటి, నేరేళ్ళ చరణ్ గౌడ్, అనవేన రమేష్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాల్కారికి వెళ్లాం : ఈవో మారుతి

నవతెలంగాణ-మహదేవపూర్

కుంభాభిషేకం నిర్వహణలో భాగంగా శంగేరి పీఠాధిపతులు వారిని ఆహ్వానించుటకు దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశం రీజినల్ జాయింట్ కమీషనర్ ఆధ్వర్యంలో దేవస్థానం అర్చక స్వాములతో కలిసి బళ్లారికి వెళ్లడం జరిగిందని దేవస్థానం ఈవో మారుతి మంగళవారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. ఆ సమయంలో మధుప్రియ గాయనికి సంబంధించిన వారు దేవాలయం బయట ఆవరణలో, గోదావరి నది వద్ద శివరాత్రికి సంబంధించిన భక్తి పాట చిత్రీకరించేందుకు అనుమతి ఇవ్వాలని సెల్ ఫోన్ ద్వారా కోరారు. దేవాలయం బయట గానీ గోదావరి నది వద్ద గాని పాట చిత్రీకరించుటకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ గర్భాలయంలో పాట చిత్రీకరించుటకు వీలులేదని తెలిపామన్నారు. దేవస్థానం కార్యాలయము నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మధుప్రియ గాయని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి గర్భాలయంలో భక్తి పాట చిత్రీకరించిందన్నారు. దేవస్థానం కార్యాలయము నుండి ఎలాంటి అనుమతి లేకుండా పాట చిత్రీకరించుటకు అవకాశం ఇచ్చిన అర్చక స్వామి ఏ. రామకృష్ణకు నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. సదరు అర్చక స్వామిని, డ్యూటీ సిబ్బందిని విచారించగా దేవాలయంలో పాట చిత్రీకరించిన సమయంలో దేవాలయం తలుపులు వేయడం గానీ, భక్తులను ఇబ్బంది పెట్టి అసౌకర్యానికి గురి చేయడం గాని జరగలేదని ఈవో తెలిపారు.

బాలికలకు సైకిళ్ళు పంపిణీ



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 100 మంది బాలికలకు మంగళవారం సైకిళ్ళు పంపిణీ చేశారు. 100 ఫర్ 100 ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వరంగల్, నళిని ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్అధికారి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సలహాదారు, 100 ఫర్ 100 ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు ఆదిత్యనాథ్ దాస్ హాజరై బాలికలకు సైకిళ్ళను అందచేసారు. నళిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు విష్ణుకుమార్ శర్మ, రోటరీ క్లబ్ వరంగల్ సభ్యులు కుమారస్వామి, మండల విద్యాశాఖ అధికారిణి పొదెం మేనక, ప్రోగ్రాం సమన్వయకర్త చందా భద్రయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, బాలాజీ, సత్యనారాయణ, ఉపాధ్యాయులు మద్దెల నాగేశ్వరరావు, మాధురి దేవి, అనసూర్య, సునీత, వెంకటేశ్వర రెడ్డి, క్రాంతి, రాజు , నాగమణి, నాగమ్మ నాగేందర్ నరేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాంపతి



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాంపతి మానవత్వం చాటుకున్నారు. ఆదిలాబాద్ కి చెందిన ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం భద్రాచలం లో దైవ దర్శనం చేసుకొని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం బయలుదేరారు. ఈ క్రమంలో తాడ్వాయి - పసర మధ్యలో రహదారి పై ఉన్న కోతులను తప్పించబోయి వారి వాహనం చెట్టును దికొట్టింది. ప్రమాదంలో డీఈ శ్రీనివాస్‌తో సహా కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. ఏటూరు నాగారం నుండి ములుగు వెళ్తున్న పౌరసరఫరాలశాఖ ములుగు జిల్లా మేనేజర్ రాంపతి సంఘటన స్థలం వద్ద ఆగి క్షతగాత్రులను తన వాహనంలో ములుగు ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. అంబులెన్సు కి సమాచారం అందించి మరికొంతమందిని అంబులెన్సు లో ఆసుపత్రి కి చేర్చారు. గాయాల పాలైన క్షతగాత్రులను క్షేమంగా ఆస్పత్రులకు తరలించినందుకు రామ్ పతికి పలువురు అభినందనలు తెలిపారు.

అటవీ గిరిజన ప్రాంతాల్లో వెల్లువిరుస్తున్న అభివృద్ధి చైతన్యం

గవర్నర్ జిష్ణుదేవ్ దత్తత తీసుకున్న గ్రామంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

ఈనెల 24న గవర్నర్, మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సన్నాహాలు







నవతెలంగాణ -తాడ్వాయి

ఒకప్పుడు ఎవరికీ పట్టని గ్రామం. ఇప్పటికీ గ్రామానికి చేరుకోవడానికి సరైన దారిలేని దైన్యం. ఇది గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి పరిస్థితి. నిజంగా స్థానిక ఆదివాసీలకు ఒక వరం లాంటిదే. ఈనెల 24న గవర్నర్ రాకతోనైనా కొండపర్తి గ్రామం దశ మారుతుందనే ఆశతో ఆయనకు స్వాగతం పలికేందుకు అక్కడి కొండపర్తి సంసిద్ధలవుతున్నారు. ఆదివాసీలు నివసిస్తున్న కుగ్రామమది. గత సంవత్సరం ఆగస్టు 31న తలెత్తిన ప్రక తి విపత్తుకు ఆ ప్రాంతంలో అడవి వ క్షాలతో పాటు, పూర్తిగా ఇండ్లు కూలిపోయి ఆ గ్రామంలో కూడా తీవ్రంగా నష్టం జరిగింది. అభివ ద్ధికి దూరంగా ఉన్న ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి కు గ్రామాన్ని, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క సహకారంతో గవర్నర్ దత్తత తీసుకున్నారు. దీంతో అధికార యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లా పాలన అధికారి కలెక్టర్ తో పాటు, ఐటీడీఏ పీవో, అధికారులు గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కార్యచరణ ప్రారంభించారు.

గ్రామ సమస్యలపై సర్వే

గవర్నర్ విష్ణుదేవ్ దత్తత తీసుకోవడంతో అధికారులు ఆ గ్రామంపై దృష్టి మరల్చారు. గవర్నర్ కార్యాలయం సిబ్బంది ఇటీవల గ్రామానికి వచ్చి స్థానిక అధికారులతో కలిసి సమగ్ర సర్వే నిర్వహించారు. 324 మంది జనాభా ఉండగా, 68 కుటుంబాలు ఉన్నాయి. 185మంది ఓటర్లు ఉన్నారు. గ్రామంలో సరైన రథాలు లేవు మురుగునీటి కాలువల నిర్మాణం జరగలేదు. జాతీయ రహదారికి మూడు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ గ్రామానికి రవాణా మార్గం సరిగా లేదు. విద్యా వైద్యం ఉపాధి వ్యవసాయం మహిళా సాధికారత తదితర సమస్యలన్నీటిని అధికారులు గుర్తించారు.

రెండు కమిటీ భవనాల నిర్మాణం

అధికార యంత్రాంగం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించి ఈనెల 24న గవర్నర్ విష్ణుదేవ్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చేతుల మీదగా ప్రారంభం ఉంది. కనుక పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రూ.70లక్షలతో రెండు కమ్యూనిటీ భవన నిర్మాణాలు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వీటిలో గ్రామంలోని మహిళలు పురుషులకు ఉపాధి కోసం శిక్షణ ఇవ్వనున్నారు. విస్తరాకుల తయారీ, టైలరింగ్, అల్లికలు, శానిటరీ వస్తువులు, మసాలాలు తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామంలో రూ.68 లక్షలు వెచ్చించి రెడ్కో సంస్థ నుంచి ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించనున్నారు. గ్రామంలో అందరికీ 64 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నారు. గ్రామంలో అన్ని వీధులలో సిమెంట్ రోడ్లు, మురుగునీరు కాలువలు నిర్మాణం చేపట్టనున్నారు.



మేడారంలో మినీజాతర సందడి

వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

30వేలకు పైగా వచ్చిన భక్తులు

వనదేవతలకు ముందస్తు మొక్కులు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో మినీ జాతర సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 30వేలకు పైగా భక్తులు మంగళవారం తరలివచ్చి సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. వచ్చేనెల ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు జరిగే మినీజాతర (మండ మెలుగు) పండుగకు ముందుగానే భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుం టున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రవేటు వాహనాలలో మేడారం చేరుకున్నా రు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి కల్యాణకట్టలో తలనీలాలు సమర్పిం చుకున్నారు. అనంతరం వనదేవతల గద్దెలకు చేరుకొని నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు కుంకుమ, చీరెసారెలు, కొబ్బరికాయలు, పూలు, పండ్లు తల్లులకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 30వేలకు పైగా భక్తులు మే డారం అమ్మవార్లను దర్శించుకున్నారని దేవాదాయశాఖ ఈవో రాజేంద్రం తెలి పారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలు దర్శించుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



సోలార్ మోడల్ విలేజ్ జగ్గన్నపేటలో విద్యుత్‌శాఖ అధికారుల సర్వే

నవతెలంగాణ- ములుగు


ములుగు మండలంలోని సోలార్ మోడల్ విలేజ్ జగ్గన్నపేట గ్రామాన్ని మంగళవారం విద్యుత్తుశాఖ ములుగు డీఈఈ ఆపరేషన్ నాగేశ్వరరావు, ఏడీఈ వేణుగోపాల్ , ములుగు మండల ఏఈ రవి, ఏఏఓ శీనయ్య 6 మండలాల సబ్ ఇంజనీర్లు, ఇతర విద్యుత్తు సిబ్బందితో కలిసి సందర్శించి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా అధికార ప్రతినిధిగా గొంగల్ల కట్టయ్యయాదవ్

నవతెలంగాణ- ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా జంగాలపల్లి గ్రామానికి చెందిన గొంగళ్ళ కటయ్య యాదవ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు మంగళవారం నియామక ఉత్తర్వులు అందించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తూ, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నీతి, నిజాయితీతో బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి గొంగళ్ళ కట్టయ్య యాదవ్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్న గుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, రాజేందర్, స్టేట్ సోషల్ మీడియా మెంబర్ కోడిపాక రవి, అన్ని మండలాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ రవిచందర్ పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మాజీ సర్పంచ్ బండారు హరినాథం తల్లి బండారు వెంకటరత్తమ్మ సంవత్సరీకం మంగళవారం జరిగింది. రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు, యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, యూత్ నాయకులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మైనారిటీ నాయకులు ,మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామ సభలో హెల్త్ క్యాంపు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ సందర్భంగా చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మె డికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున, పీహెచ్ఎన్ శైలజ , హెచ్.వీ పద్మ, భాగ్యలక్ష్మి , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిదనసరి సూర్య



నవతెలంగాణ- ములుగు

ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దనసరి సూర్య పాల్గొని మాట్లాడారు. మంగళవారం నుండి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభల్లో 4 సంక్షేమ పథకాలపై ఎలాంటి సందేహాలున్నా చర్చించి పరిష్కరిస్తారని అన్నారు. జనవరి 26 నుండి కొత్తగా 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతు భరోసా,ఇ ందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీలో రేషన్ కార్డులు ఇప్పుడు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, కోశాధికారి అన్వేష్, మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ మండల ఉపాధ్యక్షుడు రాజు,యూత్ సెక్రటరీ శ్రావణ్, జిల్లా నాయకులు భిక్షపతి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ప్రజాపాలన గ్రామసభలు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మేడారం, పంబాపురం, కామారం, అంకంపల్లి గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. పంభాపూర్ లో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల మంజూరు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. నాలుగు పథకాల లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. జాబితాలో కొందరు పేర్లు చేర్చలేదని స్థానికులు ఆరోపించగా జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని, ప్రజా పాలన కేంద్రాలలో అప్లై చేసుకోవాలని తెలిపారు. ప్రతి పేదవారికి పథకాలు అందేలా క షి జరుగుతుందన్నారు. మాజీ సర్పంచులు, ఏపీవో అనిల్, ఎపిఓ శ్రీధర్ రావు, ఏపీఎం శ్రీనివాస్, వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్



నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజా పాలన గ్రామ సభలకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అర్హులైన లబ్దిదారులకోసం నిర్వహించే గ్రామ సభల్లో గ్రామ అధ్యక్షులతో పాటు నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండాలన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలన్నారు. గ్రామసభలకు వచ్చిన అధికారులకు ప్రజలందరూ సహకరించాలని, ఏమైనా పొరపాట్లు జరిగితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సరి చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డు ప్రక్రియ నిరంతరం గా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్‌గౌడ్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మాజీ సర్పంచ్ లు ఇర్ప సునీల్ దొర, ముజఫర్, సింగిల్ విండో డైరెక్టర్ రంగరబోయిన జగన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి, బండారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించేదీ లేదు : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మంగపేట

విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మండలంలోని మంగపేట, చుంచుపల్లి , బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మంగళవారం సందర్శించారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రులలో మందుల నిల్వల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్,టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, ఐటీడీఏ ప్రోగ్రాం మేనేజర్ మహేందర్, మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ గౌతం, డాక్టర్ అఖిల, డాక్టర్ చిన్నపాక యమున, డాక్టర్ కారం నిఖిల్, పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ తరుణ్, డాక్టర్ మనోజ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నర్సాయిగూడెం, చుంచుపల్లి, కొత్తూరు మొట్లగూడెం, బ్రాహ్మణపల్లి, దోమెడ, బాలన్నగూడెం గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయా గ్రామాలలో గ్రామ సభలలో సంబంధిత అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి ఆయా గ్రామ సభలకు విచ్చేసిన ప్రజలకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీఓ భద్రు నాయక్, ఎంపీఓ మమత, మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు పాషా, రాజేష్ కుమార్, సుదర్శన్, హేమంత్, ఎట్టి రాంబాబు, అంజన్ కుమార్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ ఎండి.అంకుష్, టెక్నికల్ అసిస్టెంట్లు శిరీష , సాయి, రాంబాబు, రాజ్ కుమార్, ఆయా గ్రామాల గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



హోంగార్డ్ పి నర్సింగరావ్‌కు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-ములుగు

పోలీస్ శాఖలో హెూంగార్డ్‌గా 35 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పి నర్సింగరావ్‌ని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మంగళవారం పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పి నర్సింగరావ్ విధి నిర్వహణలో అత్యంత అంకితభావంతో పనిచేసి పోలీస్‌శాఖలో ప్రతి ఒక్కరి మన్ననలను అందుకున్నారని ప్రశంసించారు. ఆయన విధుల్లో తోడ్పాటందించిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. జీవితాంతం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్, ఆర్ఐ తిరుపతి తదితర అధికారులు పాల్గొన్నారు.



పేదలందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి

నవతెలంగాణ -తాడ్వాయి

ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ రూ. 12000 ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కానీ వర్తింపజేయాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ పేదలందరికీ అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మంజూరు చేయాలని కోరారు. వ ద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెంచిన పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చే పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంక్షేమ పథకాలు నిరంతర ప్రత్యేకంగా చేయాలని తెలిపారు.

ఫిబ్రవరి 15 నుంచి ఉచిత కోచింగ్

ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సీహెచ్ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

ఆర్ఆర్బి, ఎస్ఎస్సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని వచ్చే ఫిబ్రవరి 15 నుంచి రాష్ట్రంలో అన్ని (12) టిజి బిసి స్టడీ సర్కిళ్ళ లో నిర్వహించనున్నట్లు టిజి బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సిహెచ్ రవీందర్ రెడ్డి మంగళవారం తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు ఆన్లైన్ www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ, 1,50,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ, 2,00,000 లోపు ఉండాలనీ, అభ్యర్థులు ఎంపిక విధానం రూల్ అఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు ఉంటుందనీ, మరిన్ని వివరాలకు 040-24071178లో సంప్రదించాలని ఆయన సూచించారు.

నాలుగు పథకాలపై గ్రామసభలు

- పథకాల అమలు ఆలస్యంపై ప్రజల్లో అసహనం..

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలపై ఎనిమిది గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని అలంఖానిపేట, అమీన్‌పేట, అప్పల్‌రావు పేట, చంద్రుగొండ, చిన్నకొర్పోలు, నాగారం, గొట్లకొండ, పత్తిపాక గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని అలంఖానిపేటలో జరిగిన గ్రామసభకు లబ్దిదారులతోపాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈక్రమంలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాల అమలు నిర్లక్ష్యం వహిస్తూ పథకాలను పేరుతో కాలయాపన చేస్తోందంటూ లబ్దిదారులు, ప్రజలు గ్రామసభలో అసహనం వ్యక్తం చేశారు. పథకాలకు లబ్దిదారుల ఎంపిక పేరిట అర్హులను పథకాలకు దూరం చేస్తూ అనర్హులకు లబ్దిచేకూరేలా పనిచేస్తోందంటూ గ్రామసభలలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కొత్త రేషన్‌కార్డులు మంజూరుతోపాటు చేర్పులు, మార్పులు చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్లు తక్షణం మంజూరు చేసి నిర్మాణాలు జరిగేలా, ఆత్మీయ భరోసా పేరిట కూలీ చేసుకునే పేదలకు కాకుండా గ్రామంలో అనర్హుల పేర్లు జాబితాలో చేర్చారని, రైతు భరోసాలో వ్యవసాయ భూములకు చెల్లింపులు తగ్గించేలా ప్రభుత్వం యత్నిస్తోందని మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మీరవి, మాజీ వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్‌తోపాటు పలువురు అధికారులకు ప్రశ్నించారు. తక్షణమే నిధులు విడుదల చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామసభల పేరిట కాలయాపన మానుకోవాలన్నారు. అలంఖానిపేట గ్రామసభకు ప్రత్యేకాధికారి మమత, కార్యదర్శి మధు నాలుగు పథకాల జాబితా పేర్లు గ్రామసభలో చదివి వినిపించారు. చిన్నకొర్పోలులో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ రాజ్‌కుమార్, అమీన్‌పేటలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, అప్పల్‌రావుపేటలో పీఆర్ ఏఈ రాజ్‌కుమార్, చంద్రుగొండలో ఏఓ నాగరాజు, గొట్లకొండలో సూపరింటెండెంట్ దయాకర్, నాగారంలో డిప్యూటీ తహసీల్దార్ రవి, పత్తిపాకలో ఇరిగేషన్ డీఈ యాదగిరితోపాటు పంచాయతీ కార్యదర్శులు, ఎఈఓలు, ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఊకల్ గ్రామ సభ

గ్రామ సభకు అధిక సంఖ్యలో విచ్చేసిన ప్రజలు

నవతెలంగాణ-రాయపర్తి



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలపై నిర్వహిస్తున్న గ్రామసభను మంగళవారం మండలంలోని ఊకల్ గ్రామంలో ఏర్పాటు చేశారు. గ్రామ సభ అధ్యక్షుడిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య మహేందర్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి విచ్చేసి సభలో పాల్గొన్నారు. గతంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల జాబితాను కార్యదర్శి మహేందర్ గ్రామస్తులకు చదివి వినిపించారు. దీంతో పలువురు తమ పేర్లు రాలేదని ఒక్కరిద్దరన్నారు. దాంతో వారి సందేహాలకు కార్యదర్శి పూర్తిస్థాయిలో అవగాహన పరుస్తూ సమాధానాలు తెలిపారు. ఈసభలో ఏఈఓ క్రాంతికుమార్, రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ అరుణ, బాలాజీ జీపీ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వానికి సిఫారసు చేస్తాం

డీపీవో కల్పన

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాల అమలు కోసం గ్రామసభల ద్వారానే అర్హులైన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని డీపీవో కల్పన తెలిపారు. ఈసందర్భంగా ఆమె దరఖాస్తులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మండలంలోని అనంతారంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. అలాగే మండలంలోని చింతనెక్కొండ, కల్లెడ, అన్నారం షరీఫ్, అనంతారం,పర్వతగిరి, ఎనుగల్లు వడ్లకొండ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో భాగంగా జాబితాలో లేని నూతన దరఖాస్తులు తీసుకుని అట్టి దరఖాస్తుల్లోని అర్హులైన లబ్దిదారులను ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్, తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, ఐకేపీ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి అన్నారు. ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నిత్యం ప్రతిరోజు రోడ్లపై జరిగే ప్రమాదాలను, వాటికి గల కారణాలను వివరించే కరపత్రికలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరికీ అందించాలని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలైన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ తో ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఆర్‌డీఎఫ్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి

రంగారెడ్డి జిల్లా కొల్లూరులో ఈ నెల 19 న జరిగిన 44 వ ఎస్‌టీపీసీ జూనియర్ విలువిద్య రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఈ విలువిద్య పోటీలో భాగంగా 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విభాగంలో ఆర్‌డీఎఫ్ అకాడమీ నుండి 4గురు విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కోచ్ రేణు మండల వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, అధ్యాపక బృందం వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

హుండీ లెక్కింపు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో గల ప్రముఖ పుణ్య క్షేత్ర మైన శ్రీదూడల మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపును నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా జాతరకు వచ్చిన భక్తుల నుండి వచ్చిన కానుకలు మొత్తం రూ.51,260/-అక్షరాల యాభై ఒక్క వెయ్యి రెండు వందల అరవై రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు, కార్యనిర్వహణాధికారి రత్నాకర్‌రెడ్డి లు మంగళవారం తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ డైరెక్టర్‌లు, గోపనపల్లి మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ సీఐగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఎస్.శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నెక్కొండ సీఐగా బాధ్యతలు నిర్వహించిన చంద్రమోహన్ ఎస్‌బీకి బదిలీ కాగాడీసీఆర్‌డీ సిరిసిల్లలో పనిచేసి కమిషనరేట్‌లో పనిచేస్తున్న శ్రీనివాస్ నెక్కొండకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ నెక్కొండ మండల ప్రజల సహకారంతో శాంతిభద్రత పరిరక్షణకు పాటుపడుతానన్నారు. బాధ్యతలు చేపట్టిన సీఐని ఎస్సై మహేందర్, పోలీసు సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులోని యాదవనగర్, తీగల సత్యనారాయణ కాలనీలలో విరిగిన విద్యుత్ స్తంభాలను బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న యుద్ధ ప్రాతిపదికన 20 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో ఉన్న ఆకాలనీలకు విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు కృషి చేశారు. విద్యుత్ శాఖాధికారులు తక్షణమే స్పందించి 20 విద్యుత్ స్తంభాలు తీసుకొచ్చి ఆ కాలనీలో నిలిపి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడానికి కృషి చేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలవాలి

ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ

నవతెలంగాణ-తొర్రూరు



ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగలు నిర్వహించే పోరాటానికి ప్రతిఒక్కరూ మద్దతు ప్రకటించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మంగళవారం డివిజన్ కేంద్రంలో విశ్రాంతిభవనంలో తెలంగాణ ఎరుకల సంఘం మహిళా విభాగం సమావేశం జిల్లా అధ్యక్షురాలు మాదగాని అనూష అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా శైలజ మాట్లాడుతూ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నిర్వహించే పోరాటానికి అడ్డుపడే స్వార్థపరుల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా చేస్తున్న వర్గీకరణ పోరాటానికి తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ నాయకత్వంలో పనిచేస్తున్న ఎరుకల మహిళా విభాగం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు-వేల గొంతులు కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ నాగమణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నడిగడ్డ బుచ్చమ్మ, నాయకురాలు యాకమ్మ, ప్రియ, గీత తదితరులు పాల్గొన్నారు.

107 సర్వేనెంబర్‌పై హైడ్రాలో ఫిర్యాదు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న 107, 110 సర్వే నెంబర్లలో 1.34 గుంటలతో పాటు గ్రీన్ ల్యాండ్, ప్రైవేట్ ల్యాండ్ అక్రమించుకున్న వ్యాపారిపై పై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రూ.1000 కోట్లు విలువగల ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బుద్ధభవన్ హైడ్రా కమిషనర్ ఆఫీసులో లంబాడి హక్కుల పోరాట సంఘం, తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ ప్రధాన సలహాదారుడు విష్ణునాయక్, పొట్టి శ్రీరాములు యునివర్సిటీ నాయకుడు సురేష్ బాబు, ఎల్ఎస్‌వో జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, సోమోజి నాయక్‌లు ఉన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

గుడుంబా తయారు చేసినా, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని తొర్రూరు ఎక్సైజ్ ఇన్‌ఛార్జ్ సిఐ ఆర్.ప్రవీణ్ అన్నారు. తొర్రూరు ఎక్సైజ్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు పలు ప్రాంతాలలో ఈనెల 17 నుండి 21 వరకు దాడులు నిర్వహించారు.ఈదాడుల్లో 23 కేసులు నమోదు చేసి 29 మందిని అరెస్టు చేశారు.150 లీటర్ల నాటు సారాయి, 2900 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 5 వాహనాలను స్వాధీనం చేసుకుని 39 మంది వ్యక్తులను వివిధ మండలాల తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈదాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళిరెడ్డి, తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

మండలంలోని పొల్లెపల్లి, మడిపల్లి, కంఠాయపాలెం, గ్రామాలలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి మంగళవారం పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబాలకు తక్షణ ఆర్థికసాయం అందిస్తూ, వారికి చేయూతగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, రామ సహాయం, కృష్ణ కిషోర్‌రెడ్డి, స్థానిక నాయకులు మండల ప్రముఖులు, పార్టీ సీనియర్ నాయకులు, యువత నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాసు కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో దాడి వినయ్, శిరంశెట్టి హరికృష్ణ, అనంతగిరి నితిన్, వల్లందాసు చిన్ని, కందిక సుధాకర్, నరుకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

10 లీటర్ల నాటు సారా స్వాధీనం..

1100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం..

నవతెలంగాణ- చెన్నారావు పేట

నాటు సారా నిర్మూలనకై ఎక్సైజ్ అధికారులు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మంగళవారం నర్సంపేట ఎక్సైజ్ అధికారులు చెన్నారావుపేట మండలంలోని జీడిగడ్డ తండాలో విస్తృత తనిఖీలను నిర్వహించారు. ఈవిస్తృత తనిఖీలలో రెండు కేసులు నమోదు చేసి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈకార్యక్రమంలో నర్సంపేట ఎక్సైజ్ ఎస్సై శార్వాణి, వరంగల్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

దేవేందర్‌రావుకు నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్లు గ్రామంలో సోమవారం వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు అత్త గుండారపు అమృతమ్మ మరణించగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్‌రావులు మంగళవారం దేవేందర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇతర నాయకులు పరామర్శించారు.

గుంజేడు అటవీ ప్రాంతంలో అభివృద్ధికి శ్రీకారం

పరిశీలించిన అటవీ శాఖ సీసీఎఫ్ ధరావత్ బీమానాయక్

నవతెలంగాణ-గూడూరు



గూడూరు అటవీ శాఖ కార్యాలయం పరిధిలోని గుంజేడు అటవీ ప్రాంతం సెక్షన్ పరిధిలోని గుంజేడు ముసలమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం అటవీ శాఖ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాల సీసీఎఫ్ ధారావత్ భీమానాయక్, మహబూబాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి విశాల్ బత్తుల, వరంగల్ జిల్లా అటవీ శాఖ అధికారి అంజు అగర్వాల్‌లు మంగళవారం పరిశీలించారు. గుంజేడు అటవీ ప్రాంతానికి చేరుకున్న అధికారుల బృందం మొదట శ్రీగుంజేడు ముసలమ్మ దేవతను దర్శించుకున్నారు. గుంజేడు ముసలమ్మ దేవాలయంలోని పూజారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవాలయ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ అభివృద్ధిపై చర్చించారు ఈ పరిశీలనలో గూడూర్ డివిజనల్ అటవీశాఖ అధికారి వి. చంద్రశేఖర్‌రావు, గూడూర్ అటవీ శాఖాధికారి బి.సురేష్, కొత్తగూడ అడవి శాఖాధికారి హజావాద్, డిఆర్‌ఓలు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ క్లబ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండల పరిధిలోని హరిపిరాల గ్రామంలో గల అంబేద్కర్ యూత్ క్లబ్ ఏర్పడి రెండు సంవత్సరాలు పదవీ కాలం పూర్తయిన సందర్భంగా ఉన్న కమిటీనే మళ్లీ యథావిధిగా ఎన్నిక చేయడం జరిగిందని అంబేద్కర్ యూత్ క్లబ్ వారు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యక్షులు తలారి అశోక్, ప్రధాన కార్యదర్శి తలారి మధువన్, కోశాధికారులు టి.మురళి, టి.నరేష్, డి.చంటి, ఉపాధ్యక్షులు టి.సాయికుమార్, టి.వెంకటేష్, సహాయ కార్యదర్శిలు టి.విష్ణువర్ధన్, డి.అజయ్, ఎం.అరుణ్‌కుమార్, క్రీడా కార్యదర్శులు బి.అరవింద్, పి.సుధీర్, పి.వెంకటేష్, టి.సునీల్, సాంస్కృతిక కార్యదర్శులు టీ.అనిల్, టి.మధుకర్, పి.బాలరాజు, లైబ్రరీ కార్యదర్శిలు టి.అభిలాష్, టి. శ్రీకాంత్ న్యాయ సలహాదారులు యాకంబ్రం, గౌస్, ప్రచార కార్యదర్శి టి.సైదులు గౌరవ సలహాదారులు, కార్యవర్గ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ..

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గుగులోతు కౌసల్య లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ చొరవతో ఆల్ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ నెల్లికుదురు మండలం రత్తిరాం తండా నివాసి అయిన గుగులోత్ జగన్ తన తల్లిదండ్రులు గుగులోతు కౌసల్యా లక్ష్మణ్ పేర్ల మీద జికెఎల్ ఫౌండేషన్ స్థాపించి అమెరికాలో ఉండి ఇక్కడ విద్యార్థుల కోసం ఆలోచించి సహకారం అందించడం చాలా గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.దేవంద్రచారీ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకొని పరీక్షలకు బాగా సన్నద్ధమై 100 శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

మోటార్ యూనియన్ అధ్యక్షునిగా జిలుకర దామోదర్ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ అధ్యక్ష పదవీకి మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి జిలుకర దామోదర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి దేవేంద్రాచారి చేతులు మీదుగా టీఎస్ సీపీఎస్‌ఈయూ మండల శాఖ ఆధ్వర్యంలో గోడ పత్రిక, స్టిక్కర్ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈకార్యక్రంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రవీందర్, దస్తగిరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్రి, శ్రీధర్, ఉపాధ్యక్షులు వీరన్న, విజయశాంతి, కార్యదర్శులు లక్ష్మి, అరుణ, దేవి, తావు, ప్రవీణ్, సునీల్, లక్ష్మి నారాయణ, శోభ కుమారి, రాజు, రామారావు, రామకృష్ణ, రమేష్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మరోసారి మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు

నవతెలంగాణ-తొర్రూరు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను మరోసారి మభ్య పెట్టడంలో భాగంగా గ్రామ వార్డు సభలు నిర్వహిస్తున్నారని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు ఆరోపించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకుముందు తీసుకున్న దరఖాస్తులు బుట్ట దాఖలు చేశారని, మళ్లీ దరఖాస్తుల రూపంలో కాలయాపన చేసే ప్రయత్నం జరుగుతుందని, జిల్లా అధికారులు గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, ఎస్‌కే.అంకుష్, మాలోతు కాలునాయక్, రాయిశెట్టి వెంకన్న, జాటోతు స్వామి, భాస్కర్, సోమలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రావలసిన ఇన్సూరెన్స్ చెల్లించాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎఐసీటీయూ ముఖ్య నాయకుల సమావేశం బొల్లోజు రామ్మోహన చారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎఐసీటీయూ జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికులు మ్యారేజ్, డెలివరీ, డెత్ క్లెయిమ్‌లు అప్లై చేసుకొని 8 నెలల కాలం గడుస్తున్నా లబ్ధిదారులకు ఇంతవరకు డబ్బులు రాకపోవడం మూలంగా వారు ఆర్థికపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంక్షేమ బోర్డు నుండి ఇంతవరకు ఎందుకు వారి అకౌంట్లలో డబ్బులు జమ చేయకుండా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. కార్మిక శాఖ బాధ్యతలు ముఖ్యమంత్రి వద్ద ఉన్నందున దీనిని పరిశీలించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. లేనిఎడల లబ్ధిదారుల పక్షాన ఆందోళన చేపడుతామన్నారు. ఈసమావేశంలో ధరావత్ రమేష్, వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్, వాసవి వనిత నూతన కార్యవర్గం ఎన్నిక

ఘనంగా ప్రమాణస్వీకారం

నవతెలంగాణ -మరిపెడ

వాసవి క్లబ్ ఉమ్మడి వరంగల్ జిల్లా గవర్నర్ వేమిశెట్టి. కిషోర్ కుమార్, ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ అధ్యక్షులు మాలే యోగేశ్వర్‌రావుల ఆధ్వర్యంలో మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన తల్లాడ. చంద్రమోహన్‌ను మరిపెడ వాసవీ క్లబ్ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా గర్రెపల్లి, నగేష్, కోశాధికారిగా కటకం. కిషోర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులుగా తల్లాడ. స్వర్ణలత, ప్రధాన కార్యదర్శిగా గర్రెపల్లి. హరిత, కోశాధికారిగా కటకం. స్వాతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈప్రమాణ స్వీకార మహోత్సవంలో ఉప్పల నాగేశ్వరరావు, గర్రెపల్లి. వెంకన్న, ఉప్పల. వెంకన్న, గర్రెపల్లి సత్యనారాయణ, కటకం కిషోర్, సకినాల పురుషోత్తం, రామారావు, వుల్లి విజయకుమార్, తల్లాడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం అత్యంత పవిత్రమైనది

- బీజేపీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:



భారత రాజ్యాంగస్త్ర అత్యంత పవిత్రమైనదని, సర్వోన్నతమైనదని బీజేపీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్‌ఖల అన్నారు. మండల కేంద్రంలోని సాయిగార్డెన్‌లో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సంవిధన్ గౌరవ అభియాన్ కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందని అప్పటి నుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నామన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదని సర్వోన్నతమైనదని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు బొచ్చు సురేష్ యాదవ్, తొర్రూర్ రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు, ఎస్సీ మోర్చా మండల నాయకుడు జలగం ఆనంద్, ఎస్టీ మోర్చా జాటోతు శంకర్, బొట్టు మంచి శ్యామ్, దేశెట్టి వెంకటనారాయణ, కోట కుమార్, రాంపల్లి హరీష్, పగిడిపల రాజు, రాపోలు అన్వేష్, గజ్జి పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలి

వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గార్ల:

ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి, భూమి లేని ప్రతి నిరుపేద ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం కోట్యానాయక్ తండాలో జరిగిన జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో డీపీవో హరిప్రసాద్, ఎంపీడీవో మంగమ్మ లకు టీజీఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ భరోసా పథకాన్ని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ వర్తింపజేయాలని వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్.వీరన్న, భూక్య శ్రీను, గొనియ, రవి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

58 జీవోలో సర్వే చేసిన పేదల ఇండ్లకు పట్టాలివ్వాలి

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-మహబూబాబాద్

58 జీవోలో సర్వే చేసిన పేదల ఇండ్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఇంటి నెంబర్లను కేటాయించాలని, కరెంటు సౌకర్యం కల్పించాలని, రోడ్లు, డ్రైనేజీ స్కూల్స్‌కు తదితర మౌళిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ లెనిన్ వత్సాల్ టొప్పోకు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, సబ్ డివిజన్ నాయకులు సామ పాపయ్య, కుక్కముడి యాకయ్య, సామ రజిత, గుండెల కృష్ణ, శివారపు శారద, కుక్కమూడి అనిత, కల్పన, మునిత సోమయ్య, మాలోత్ శ్రీను, ముత్తయ్య కళ్యాణి, వేణు తదితరులతో పాటు 200 మంది పేదలు పాల్గొన్నారు.

క్యాట్‌లో శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల విజయదుందుభి

నవతెలంగాణ-మహబూబాబాద్



నాలెడ్జ్ ఆఫ్ అసెస్‌మెంట్‌లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించాలని ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. మానుకోటలోని కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల విడుదలైన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్(క్యాట్)-2024లో 64 మంది సెలెక్ట్ అయినట్లు తెలిపారు. సెలక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాథుర్ , కో-ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్ , సి.ఇన్‌ఛార్జ్ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ బాక్స్, టై బెల్ట్‌లు అందజేత

నవతెలంగాణ-గూడూరు

మండలంలో మచ్చర్ల శివారు బేతంచర్ల గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముయ్యబోయిన వెంకన్న తన సొంత ఖర్చులతో రూ.7వేల విలువగల సౌండ్ బాక్స్, 30 మంది విద్యార్థులకు టై బెల్టులను మహబూబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు దేశిరామ్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో పీఎంఆర్‌సీ డి.రాములు, గూడూరు పే యూనిట్ హెడ్మాస్టర్ డాక్టర్ లలిత కుమారి, ఎస్‌సీఆర్ పి. వాలు, ఉపాధ్యాయుడు సాంబయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియంత్రణపై అవగాహన

నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్

నవతెలంగాణ-తొర్రూరు

యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మై భారత్ వాలంటీర్లకు రోడ్డు భద్రత నియంత్రణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఎస్సై గోపీచంద్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నారాయణ, బాలాజీ, నరేష్, భిక్షపతి, ప్రవీణ్, మహేష్, పవన్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం పేదల ఆకలి తీర్చే స్ఫూర్తి మంత్రం

కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

అన్నదానం పేదల ఆకలి తీర్చే స్ఫూర్తి మంత్రమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జయశంకర్ సర్కిల్‌లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురికి అన్నం వడ్డించారు. ఈకార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు రాజేష్, చరణ్, రాజు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

ప్రైవేటు పాఠశాల డ్రైవర్‌లకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో ఏకశిలా పబ్లిక్ స్కూల్లో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జనగామ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ వారి సౌజన్యంతో జనగామ డివిజన్లో గల ప్రైవేటు స్కూల్ బస్సుల డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా రవాణా శాఖ అధికారి జివిఎస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్లకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కల్పించి తగిన సలహాలు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జనగామ జిల్లా అధ్యక్షులు పప్పు వెంకట్ రెడ్డి , సీనియర్ కరస్పాండెంట్ స్టేట్ ఈసీ మెంబర్ ఏకశిలా విద్యా సంస్థల సెక్రెటరీ పి ఉపేందర్ రెడ్డి , అరబిందో పాఠశాల కరస్పాండెంట్ స్టేట్ అడ్వైజర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ రాపాక విజయ్ ట్రెజరర్ ఉపేందర్ రెడ్డి , సీనియర్ కరస్పాండెంట్ జనగామ కాన్సెప్ట్ స్కూల్ నిర్వాహకులు నిమ్మ రామ్ రెడ్డి ,వివిధ పాఠశాలల కరస్పాండెంట్ మిత్రులు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు. జనగామ డివిజన్ లోని 30 ప్రైవేటు పాఠశాలల నుండి 70 మంది డ్రైవర్లు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-దామెర

దామెర మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులు వివిధ తరగతుల బోధించడానికి సబ్జెక్ట్ టీచర్స్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం.శివగణేష్, ఎంఈఓగా ఎ.గణేష్, డీఈవోగా ఎం.మనోజ్ఞ, ఆర్జేడిగా డి. విష్ణువర్ధన్, కలెక్టర్‌గా వి.నాగశ్రీ, అడిషనల్ కలెక్టర్ గా సిహెచ్.మేఘన వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో రాజేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు నవీన్ రవీందర్, రమేష్, సజన, రుక్మిణి, శ్రీలత మాధవి పాల్గొన్నారు.

కేయూ సమస్యలపై విద్యార్థులు పోరాడాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతిష్టాత్మకమైన కాకతీయ యూనివర్సిటీలో అనేక సమస్యలు వున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్‌హన్మకొండ జిల్లా కార్యదర్శి బాషబోయిన సం తోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకతీయయూనివర్సిటీలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేయూసమస్యలపై ఆధ్వర్యంలో బలమైన ఉద్య మాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల చరణ్, కుక్కల కుమార్, శ్రీపతి విన య్, వావిలాల నితిన్, సామర్లకోట నవీన్, వంశీ, చందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

నవతెలంగాణ-నడికూడ

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎక్కువ మొత్తంలో అర్హులైన పేదలకు అందేలా గ్రామ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముందుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారులకు లబ్ధి దారులకు సంహాకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి కోరారు.

ఏసీపీని కలిసి గ్రామ అభివృద్ధి కమిటీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం పరకాల ఏసీపీ సతీష్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్టు నివేదికను ఏసీపీకి అందించారు. ఈనెల 26న గ్రామంలో నిర్వహించనున్న జెండావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.

పూలే అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా సతీష్

నవతెలంగాణ-ఆత్మకూరు

మహాత్మా జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ నూతన యువజన సంఘం అధ్యక్షులుగా అర్షం సతీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా అర్షం అనిల్ కుమార్, అర్షం వినయ్ కుమార్, కార్యదర్శిగా హర్షం అనిల్, సహాయ కార్యదర్శిగా రంజిత్ కుమార్, గౌరవ సలహాదారులుగా హర్షం మధు హర్షం, సునీల్ తోపాటు పలువురు ని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం మణిక్యపురం గ్రామంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు దూసరి విజయ్ తాత దూసరి నీలయ్య ఆనారోగ్యంతో మంగళవారం మరణించారు. వారి పార్థివ దేహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారితో పాటు మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ , సోమిడి వెంకటరెడ్డి , సతీష్ , కెమిడి నాగరాజు , ఎదునూరి నాగరాజు , మెడ శ్రీను , వీరస్వామి , కార్తిక్ గ్రామ అధ్యక్షులు బండ ఆంజనేయులు , వారితో పాటు స్థానిక నేతలు ఉన్నారు..

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అర్హులైన ప్రజలందరికీ ఆహారభద్రతకార్డులు ఇవ్వడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింపచేయాలని బిఆర్ఎస్ యువజన నాయకులు రావుల రాజేష్ గౌడ్ మంగళవారం కోరారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారిలో కేవలం 30శాతం నుంచి 40శాతం మాత్రమే ప్రభుత్వ విడుదల చేసిన అర్హుల జాబితాలో పొందుపరచారని, మిగతా వారికి మొండి చేయి చూపించడం సబబు కాదన్నారు. ఒక్కో గ్రామంలో వందకు పైగా దరఖాస్తులు వస్తే 30 లేదా 40 మందిని మాత్రమే అర్హులుగా చేర్చారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలని కోరారు.

గ్రామ, వార్డు సభల్లో హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



గ్రామ,వార్డు సభల నిర్వహణలో హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు అత్యంత ప్రధానమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లుపింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆర్డీవోలు, ఎస్డీసీలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, అన్ని మండల, వార్డు స్థాయి క్లస్టర్ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామ/వార్డు సభల నిర్వహణపై జూమ్ మీట్ (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించి, నేటి ఏర్పాట్ల తీరుపై అడిగి తెలుసుకొని, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో ఈ సభలపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యాత్మక గ్రామాలు/వార్డుల్లో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు నీడ, టెంట్ లు, కుర్చీలు, బల్లలు, తివాచీలను పరచాలని, తాగునీరు వంటి తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని, గ్రామ/వార్డు స్థాయిలో సమయానుగుణంగా జరిగేలా చూడాలన్నారు.

ఈ సభలను ప్రారంభించే ముందు ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని తప్పనిసరిగా చదివి, వినిపించాలని తెలిపారు. ప్రతి గ్రామ/వార్డు సభల్లో హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు అత్యంత ప్రధానమని, డెస్క్ ల ద్వారా కొత్త దరఖాస్తులను, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించాలని వెల్లడించారు. రైతు భరోసా సర్వేఅర్హుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల జాబితా, మీ-సేవా దరఖాస్తుల జాబితా, సర్వే పరిశీలనలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబితా, ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను ఈ సభలలో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, ఏ ఒక్క జాబితాలో కూడా తప్పిదాలకు గురికావొదన్నారు. ఈ లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, అనవసర అపోహలకు గురికావొద్దని, ఈ గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాకనే తుది జాబితాను ప్రకటిస్తామనే విషయాలను చాలా ప్రాధాన్యతతో సంయమనం పాటిస్తూ క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. అదే విధంగా హెల్ప్ డెస్క్ ల వద్ద కొత్త దరఖాస్తులు, సర్వే పరిశీలన అభ్యంతరాల రిజిస్టర్ లను తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని, ఆ రిజిస్టర్ లలో ప్రతిదీ నమోదు చేయాలని, వాటిని ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామ/వార్డు సభల్లో పకడ్బందీగా పోలీసు బందోబస్తును నిర్వహించాలని సూచించారు. ఈ జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

తొర్రూరు గ్రామసభలో అధికారులను కోరిన గ్రామస్తులు

రుణమాఫీ చేసి ప్రజల్లోకి వెళ్లాలని అయ్యంగారిపల్లిలో డిమాండ్

ప్రశాంతంగా గ్రామసభలు

నవతెలంగాణ-పాలకుర్తి



అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామ సభలో గ్రామస్తులు అధికారుల ముందు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక దరఖాస్తుల పరిశీలన అనంతరం మంగళవారం ఏర్పాటుచేసిన గ్రామసభల్లో భాగంగా మండలంలోని తొర్రూరులో ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆ గ్రామ ప్రత్యేక అధికారి ఇందిరమ్మఇండ్ల లబ్ధిదారుల జాబితాను, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల జాబితాను గ్రామసభ ముందు ప్రవేశపెట్టడంతో అనరులకే ప్రాధాన్యత ఇచ్చారని గ్రామస్తులు గ్రామసభ దష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల్లో పేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలు భూములున్న వారికి ప్రాధాన్యత ఇచ్చారని సభ దష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అధికారులు అణువుల జాబితాను తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. మండలంలోని అయ్యంగారిపల్లిలో గ్రామ సభలో డి ఆర్ డి ఎ పి డి వసంత గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతుండగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ భర్త కరుణాకర్ రుణమాఫీ పూర్తి స్థయిలో చేయకుండానే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాల పేరిట గ్రామసభలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. రెండు లక్షల పైబడి బ్యాంకులో రుణమున్న రైతులు అనేకమంది ఉన్నారని, 2 లక్షలకు పైబడిన అప్పును బ్యాంకుల్లో చెల్లించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని గ్రామసభ దష్టికి కరుణాకర్ తీసుకువచ్చారు. స్పందించిన డిఆర్డిఏ పిడి వసంత మాట్లాడుతూ రుణమాఫీ సమస్యను గ్రామసభల్లో చర్చించడానికి ఎలాంటి ఆదేశాలు లేవని, ప్రజల అభిప్రాయాలను కలెక్టర్ అదష్టకి తీసుకువెళతానని తెలిపారు. తొర్రూరు, అయ్యంగార్ పల్లి మినహా కొండాపురం, తీగారం, లక్ష్మీనారాయణ పురం, పెద్ద తండా బి, బిక్య నాయక్ పెద్ద తండా, నారబోయిన గూడెం, మైలారం గ్రామాల్లో జరిగిన గ్రామసభలు సజావుగా జరిగాయి. గ్రామ సభల్లో పాల్గొన్న డిఆర్డిఏ పిడి వసంత, తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో రాములు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకే ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పేదలకు అందించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. జాబితాలో పేరు రాని లబ్ధిదారులు

దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, గ్రామ సభల ప్రత్యేక అధికారులు వేణుగోపాల్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంతి, డాక్టర్ అశోక్ రెడ్డి, ఎంపీఓ రవీందర్, ఆర్ఐ రాకేష్ తోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.